Prajalakshyam Telugu Daily
# ప్రజాలక్ష్యం
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి
సంపుటి: 16 | సంచిక: 75 | కరీంనగర్ | శుక్రవారం 1 ఆగస్టు, 2025 | పేజీలు: 12 | వెల: 2.00

## హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావుపై సస్పెన్షన్ వేటు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్మోహన్‌రావుపై సస్పెన్షన్ వేటు పడింది. ఆర్థిక అవకతవకలు, నిధుల దుర్వినియోగం, ఫోర్జరీ ఆరోపణలు,అధికార దుర్వినియోగానికి సంబంధించిన తీవ్రమైన ఆరోపణల నేపథ్యంలో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సస్పెన్షన్ తక్షణమే అమల్లోకి వస్తుందని, తదుపరి విచారణ పూర్తయ్యే వరకు జగన్మోహన్‌రావు హెచ్‌సీఏ కార్యకలాపాల్లో పాల్గొనరాదని ఆదేశించింది.

## ఆ పదిమంది తక్షణమే రాజీనామా చేయాలి: పార్టీ మారిన ఎమ్మెల్యేలపై రాజయ్య

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్: పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజయ్య డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో సభాపతి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించడాన్ని ఆయన స్వాగతించారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి మూడు నెలలలోపు స్పీకర్ చర్యలు తీసుకోవాలని, వారిని అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

### - కేంద్రంపై రాహుల్ విమర్శలు




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూలై 31 : భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు.

8లో

## ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

### - కేంద్రానికి శశిథరూర్ సూచన




(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, జూలై 31 : ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గదన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపి శశిథరూర్ అన్నారు. ఇది మన వాణిజ్యంపై తీవ్రప్రభావం చూపుతుందని అన్నారు. భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు అదనంగా జరిమానాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు.

8లో

## మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?

### - సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ రావు ప్రశ్న



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 31 : తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని హరీశ్‌రావు ప్రస్తావి స్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.

8లో

## ఎమ్మెల్యేల అనర్హ పిటిషన్‌పై తీర్పు

### - స్వాగతించిన తెలంగాణ బిజెపి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 31 : పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బిజెపి స్వాగతిం చింది. ఈ తీర్పును తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ తీర్పు మంచి పరిణామమన్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రె స్‌లు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయని విమర్శించారు.

8లో




## కీలక భేటీకి రంగం సిద్ధం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జులై 31: కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇప్పటికే ప్రభుత్వానికి అందింది. ఈ నివేదికపై శుక్రవారం నాడు హైదరాబాద్‌లో కీలక సమావేశం జరగనుందని తెలుస్తోంది. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డికి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావుతోపాటు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బుజ్జా ఈ నివేదికను అందజేయనున్నారు. అనంతరం దీనిపై వీరు చర్చించనున్నట్లు సమాచారం. వచ్చే కేబినెట్ భేటీలో ఈ నివేదికపై చర్చించి.. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారు. అందులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని నిర్మించారు. అయితే 2023 ఎన్నికలకు కొద్దిరోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని కొన్ని పిల్లర్లు కుంగాయి. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని.. అందుకే ఈ విధంగా జరిగిందంటూ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ఆరోపణలు

8లో

## సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

### - స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 31 : ఫిరాయింపుల ఎమ్మెల్యే ల వ్యవహా రంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చిం చి నిర్ణయం తీసుకుం టామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యే లకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు.




## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు...

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 31 : తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చారు సీజేఐ గవాయ్. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు. కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన తీర్పు రిజర్వ్ చేశారు జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.

**సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వివరాలు..**

'పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలి. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉంది. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్

8లో

## దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

### - ట్రంప్ వాణిజ్య సుంకాలపై పీయూష్ గోయల్

### - లోక్‌సభలో ప్రకటించిన కేంద్రమంత్రి పీయూష్ గోయల్



(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, జూలై 31 : దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆగస్టు 1 నుంచి భారత వస్తువులపై 25శాతం టారిఫ్ విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై.. లోక్‌సభలో పీయూష్ గోయల్ మాట్లాడారు. ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా భారత్-అమెరికా రెండు దేశాలు సమతుల్య, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎంఈలు వంటి వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తోందని గోయల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం

8లో

## స్పీకర్‌కు సుప్రీం సూచనలు మాత్రమే చేసింది

### - గతంలో ఫిరాయింపులను మరచిన బిఆర్ఎస్

### - మీడియా సమావేశంలో మండపడ్డ అద్దంకి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 31 : ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ అధికారాలను సుప్రీంకోర్టు ప్రశ్నించలేదని, కేవలం సూచనలు మాత్రమే చేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి

8లో

## ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

### - జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 31 : హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలి కారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ-అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేం దుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొం దించడంలో కీలకంగా వ్యవహ రించారన్నారు. ఆమె అందించిన సహకారం, దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ తెలంగాణ అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందిం చాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.

## కేసీఆర్ చేసిన తప్పులను మాపై రుద్దుతున్నారు

### - మల్లు భట్టి విక్రమార్క ఫైర్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖమ్మం జిల్లా, జూలై 31 : తమ ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడు కుంటామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని నొక్కిచెప్పారు. ఇవాళ(సోమవారం,జులై 14)న కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు

8లో

## తెలంగాణలో సమగ్రమైన క్రీడా విధానం

### - సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు రూపకల్పన

### - క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, జూలై 31 : సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం 2025 ను రూపొం దించామని రాష్ట్ర క్రీడలు యువ జన సర్వీసులశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గం ఆత్మకూరు కేంద్రంలో స్పోర్ట్స్ కాంక్లేవ్ పోస్టర్ ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ద కాలం నుండి విస్మరించబడ్డ క్రీడా రంగం సీఎం రేవంత్ రెడ్డి నాయక త్వంలో వేగవంతంగా పనిచేస్తూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి జరుగు తోందని అన్నారు. తాను క్రీడల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొత్తం మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలోనే క్రీడారంగం ఆమోదింపబడటం ఒక క్రీడాకారుడిగా తనకి ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు.

8లో

## అభివృద్ధి కోసమే ఫిరాయించా: తెల్లం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాచలం, జూలై 31 : భారత రాష్ట్ర సమితినుంచి కాంగ్రెస్ లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటుపై సుప్రీంకోర్టు తీర్పును శిరసా వహిస్తానని భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకటరావు అన్నారు. కోర్టు తీర్పులపై తమకు గౌరవం ఉంద న్నారు. ప్రజా ప్రతినిధిగా భద్రాచలం అభివృద్ధి కోసమే అధికారం లో ఉన్న కాంగ్రెస్‌లోకి వెళ్లానని స్పష్టంచేశారు. నియోజకవర్గంలో తనకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్న ఆయన.. ఒకవేళ ఉప ఎన్నికలు వచ్చినా మళ్లీ గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ప్రజల సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధి తనకు ముఖ్యమని అన్నారు. వెనకబడ్డ భద్రాచలం విషయంలో తాను నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే

### - ప్రతి రోగికి వైద్యులు సేవలు అందించాలి - వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి - మంత్రి ధనసరి అనసూయ సీతక్క



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ములుగు, జూలై 31 : ప్రతీ రోజు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి సీజనల్ వ్యాధుల పై వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రివెన్షన్ బెటర్ దెన్ క్యూర్ అనే నినాదానికి బద్ధులై పనిచేయాలని, వైద్యుడుగా కనిపించే దేవుళ్ళని వైద్య శాఖకు తెలుపుతూ, వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ అతి సార టైఫాడ్లపై చికిత్స తో పాటు గ్రామాలలో గ్రామ పెద్దలు యువకుల సమూహంతో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, అప్పుడే ప్రజలు వ్యాధి నియంత్రణ పట్ల చైతన్యవంతులు అవుతారని తెలిపారు. దట్టమైన అడవి ప్రాంతాలు, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలలో ఉదయాన్నే గ్రామాలకు వైద్య సిబ్బంది చేరి ఇంటింటి సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సను అందించి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని వైద్య సిబ్బందిని సూచించారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని అన్నారు. రాబోయే రెండు నెలలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే అని, మానవతా దృక్పథంతో పనిచేయాలని, రోగుల పట్ల ప్రేమ వాత్సల్యంతో వైద్యం అందిస్తే ప్రజలలో వైద్యుల పేర్లు చిరకాల నిలుస్తుందని, వైద్య సిబ్బంది సమయాన్ని పాటించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలను అందించాలని జనరల్ హాస్పిటల్ ములుగు అధికారులను సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆరోగ్య కేంద్రానికి ముందస్తుగానే నిధులను మంజూరు చేశామని గత సంవత్సర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగానే వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై పటిష్టమైన ప్రణాళికలను తయారుచేసుకొని చివరి సర్వే, ఆంటీ లార్వా చర్యలను, నిర్వహిస్తున్నామని హైరిస్కు గ్రామాలను ముందస్తుగానే గుర్తించి ఆ గ్రామాలలో దోమల నియంత్రణకై యాంటీ లార్వా స్ప్రే మరియు ఫాగింగ్ లాంటి చర్యలు తీసుకున్నామని దానితోపాటు ప్రతి గ్రామం లో ఇప్పటి వరకే రెండు పర్యాయాలు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఆశ్రమ స్కూల్లో కూడా వైద్య శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు వైద్య చికిత్సలను అందించటంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యత మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ములుగు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, ఏటూరునాగారం డిసిహెచ్ డాక్టర్ జగదీష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విపిన్ కుమార్, డాక్టర్ క్రాంతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రణధీర్, డాక్టర్ పవన్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు జనరల్ హాస్పిటల్ వివిధ విభాగాల అధికారులు మెడికల్ కాలేజ్ వివిధ విభాగాల ప్రొఫెసర్, డెమో సంపత్, ఆర్ బి ఎస్ కే టీం వైద్యాధికారులు ఎం సి హెచ్ టీం వైద్యాధికారులు, మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్స్, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

### - న్యాయమూర్తికి కృతజ్ఞతలు
### - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



హైదరాబాద్, జూలై 31 : : తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ సస్పెన్షన్

### - గంగాధర సిడిపిఓకు షోకాజ్ నోటీస్ జారీ



(ప్రజాలక్ష్యం బ్యూరో)

కరీంనగర్, జూలై 31 : విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. గంగాధర సిడిపిఓ నర్సింగారాణికి షోకాజ్ నోటీస్ ఇచ్చారు. ఈనెల 30వ తేదీ బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చొప్పదండి మండలం రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నిరుపయోగంగా ఉన్న అంగన్వాడీ కేంద్రం గదిలో ఆట వస్తువులు ఉంచి తాళం వేయడం, పిల్లలు ఉపయోగించే వాష్ రూములకు అంగన్వాడీ పనివేళల్లో తాళం వేసి ఉంచడం, పిల్లల హాజరు తక్కువగా నమోదవడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి కారణాలవల్ల రుక్మాపూర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న వి. స్వరూపను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించాల్సిన సూపర్వైజర్ కే. శశికుమారిని విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, పర్యవేక్షణ లోపం కారణంగా సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. అదేవిధంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ లోపం కారణంగా గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగారాణికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే, పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అంగన్వాడీ టీచర్లు, పర్యవేక్షకులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# డబుల్ బెడ్రూం ఇళ్లల్లో పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### - మౌలిక సౌకర్యాలన్నీ కల్పించాలి - విధుల్లో అధికారులు అలసత్వం వహించవద్దు
### - పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి - డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అన్ని హంగులతో రెడీ చేయండి
### - అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
### - అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తో కలిసి చింతకుంట డబుల్ బెడ్రూం ఇళ్ల పరిశీలన



(ప్రజాలక్ష్యం బ్యూరో)

కరీంనగర్, జూలై 31 : డబుల్ బెడ్రూం ఇళ్లల్లో పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికనపూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. గురువారంకొత్తపల్లి మండలం చింతకుంట లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. వాటిని అన్ని విధాలుగా రెడీ చేయాలని పేర్కొన్నారు. చింతకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ ఎందుకు ఉన్నాయన్న గల కారణాలపై ఆరా తీశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇంకా ఏమేమి పనులు పెండింగ్లో ఉన్నాయని వాకబు చేశారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే పూర్తి చేయాలనీ, డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు అన్ని హంగులు కల్పించి రెడీ చేయాలని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ లకు ఎక్కడా ఏమి అవసరం ఉన్నా వాటి పనులు చేపట్టాలనీ, ఇందులో ఉదాసీనంగా ఉండవద్దని అధికారులకు సూచించారు. ఇందుకు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి అధికారులకు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దాదాపు 660 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందనీ, ఇందులో పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏర్పాటు చేయని చోట తలుపులు..ఫ్లోరింగ్ నిర్మాణం.. విద్యుత్ వైరింగ్.. గ్రిల్స్ ఏర్పాటు చేయాలనీ, ఇంకేమైనా పనులు ఉన్నా వాటిని చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పనులకు సంబంధించిన అంశంపై తాము సహకరిస్తామనీ, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సకల వసతులు కల్పించి, అన్ని హంగులతో రెడీ చేయాలని ఆదేశించారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పనులపై మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పనులు పెండింగ్లో పెట్టడానికి గల కారణాలు, ఏమేం పనులు చేపట్టాలి, ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుంది, ఎంత నిధుల అవసరమవుతాయి అనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను అధికారులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దనీ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలనీ అలసత్వం వహించవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్. ఆర్ అండ్ బి ఈఈ నరసింహా చారి పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# బ్యాంకు చెక్ ను ఏ ఎస్సై కుటుంబానికి అందచేసిన సీపీ

(ప్రజాలక్ష్యం బ్యూరో)

కరీంనగర్, జూలై 31 : గత సంవత్సరం నవంబర్‌లో ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందిన ఏఎస్సై టి. రామస్వామి కుటుంబానికి పోలీస్ కోపరేటివ్ అసోసియేషన్ ద్వారా మంజూరైన రూ. 4.9 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం గురువారం మృతుడి భార్య లలితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. సంక్షేమం శ్రీధర్ రెడ్డి , పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడాల సురేందర్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు

### - ప్రజా ప్రభుత్వంలో జిల్లా వ్యాప్తంగా 55 వేల రేషన్ కార్డులు మంజూరు
### - ఎస్సీ ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జగిత్యాల, జూలై 31 : గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జిల్లా వ్యాప్తంగా 55 వేల రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని ఎస్సీ ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం మెట్ పెల్లి పట్టణంలోని జువ్వాడి భవన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క నూతన రేషన్ కార్డుల మంజూరు చేయలేదని, కనీసం దరఖాస్తు స్వీకరణ కూడా చేపట్టలేదన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 55 వేల మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, అందులో ముఖ్యంగా కోరుట్ల నియోజకవర్గానికి 11 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు. మరో 14 వేల మంది పేర్లను రేషన్ కార్డులలో నూతనంగా యాడ్ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలనే సంకల్పంతో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల అందజేయడం జరుగుతుందన్నారు. నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువకులకు ఇప్పటివరకు 60 వేల మందికి ఉద్యోగం ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో రైతు రుణమాఫీ చేయలేదు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యాధిలోనే రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేసి, 09 రోజుల వ్యవధిలో 09 కోట్ల రూపాయల రైతు భరోసా అందజేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో గత ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కులగనన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపించడం జరిగిందన్నారు. ప్రతిపక్షాలు దీనిపై రాద్ధాంతం చేయడం తగదన్నారు. బీసీ కులగనన ఎస్సి ఎబిసి వర్గీకరణకు ప్రతిపక్షాలు ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి దళితునికి ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పదవి కూడా తొలగించడం ఎంతవరకు సమంజసం అన్నారు. సామాన్య కార్యకర్త అయిన నేను నేడు మంత్రిగా అయ్యానంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తిని పిసిసి అధ్యక్షున్ని చేసిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అన్నారు. ఇలాంటి అవకాశాలు కేవలం కాంగ్రెస్ పార్టీలోనే వస్తాయని, మరే ఇతర పార్టీలోనూ ఇలాంటి గుర్తింపు లభించదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి పనిచేసి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా కృషి చేస్తామన్నారు. స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప కోరుట్ల నియోజకవర్గంలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేసింది శూన్యం అన్నారు. ప్రస్తుతం ఆయన తనయులు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావులు అధికారం లేకపోయినా ప్రజాభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు. తండ్రికి తగ్గ తనయులుగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని కొనియాడారు.



# నవోదయలో ఖోఖో విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

(ప్రజాలక్ష్యం బ్యూరో)

కరీంనగర్, జూలై 31 : చొప్పదండి లోని జవహర్ నవోదయ విద్యాలయంలో నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 33 వ "రీజనల్ లెవెల్ ఖో ఖో మీట్" ముగింపు వేడుకలు గురువారం జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విజేతలకు బహుమతులుఅంద చేశారు. ఈ నెల 29 నుండి 31 వరకు జరిగిన ఈ పోటీల్లో నవోదయ విద్యా సమితి ప్రాంతీయ స్థాయిలోని వివిధ రాష్ట్రాలలో ఉన్న నవోదయ విద్యాలయాలకు చెందిన 489 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఓవరాల్ ఛాంపియన్ గా బీదర్ నవోదయ టీం నిలిచింది. వివిధ విభాగాల్లో విజేతలకు బహుమతులు అంద చేసిన కలెక్టర్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు చదువుతో పాటు విభిన్న రంగాలు, క్రీడలలో శిక్షణ ఇస్తున్నాయనిఅన్నారు. విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన, ఎన్సీసీ కేడేట్ల పరేడ్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ పి. మంగతాయారు, చొప్పదండి తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, నవోదయ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు




# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ


## - పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం
## - కరీంనగర్‌లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం

(ప్రజాలక్ష్యం బ్యూరో)

కరీంనగర్, జూలై 31 : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి గురువారం నాడు పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన డి.రాజేందర్ (40 సంవత్సరాలు), జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఎం.వెంకటేశ్వర్లు (36 సంవత్సరాలు), ఎల్ఎండి పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన కె. దామోదర్ రావు (40 సంవత్సరాలు), రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఈ. గోపాల్ రెడ్డి (36 సంవత్సరాలు), రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన వై. చంద్రమౌళి (36 సంవత్సరాలు), ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఎం. మల్లయ్య (42 సంవత్సరాలు), మరియు సాయుధ దళ విభాగంలో ఏఆర్ ఎస్సైగా పనిచేసిన ఎం. మహేందర్ రెడ్డి (41 సంవత్సరాలు) ఉన్నారు. వీరంతా తమ ఉద్యోగ జీవితంలో పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అనంతరం, పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పరిగిలో జనహిత పాదయాత్రలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్‌సిటి (గోదావరిఖని), జూలై 31 : తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సమస్యలను వెలికి తీసేందుకు టీపీసీసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న జనహిత పాదయాత్ర మహబూబ్ నగర్ జిల్లాలోని పరిగికి చేరుకుంది. పరిగి నియోజకవర్గంలో గురువారం జరిగిన పాదయాత్ర కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పాదయాత్ర సమన్వయ కర్త రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో భాగంగా స్థానిక గ్రామాల ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలు ఎమ్మెల్యే తెలుసుకున్నారు. యాత్ర ఆరంభ దశ నుంచే ప్రతి చర్యను సమర్థవంతంగా సమన్వయపరచడంలో రాజ్ ఠాకూర్ విశేష పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనహిత పాదయాత్ర అనేది ప్రజలతో నేరుగా మమేకమయ్యే గొప్ప వేదిక అని అన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవితాలలో వచ్చిన కష్టాలను, రాష్ట్ర పాలకుల వైఫల్యాలను ప్రజలేఉద్ఘాటిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే వారి కష్టాలకు పరిష్కారం చూపగలదన్న నమ్మకాన్ని ఈ యాత్ర ప్రజల్లో నాటుతోంద ని అన్నారు.. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన నేతలు, స్థానిక నాయకులు, యువత, మహిళా శ్రేణులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు. పరిగిలోని పలు ప్రాంతాల్లో పాదయాత్ర కొనసాగుతుంది. ఈ పాదయాత్ర ద్వారా తెలంగాణ ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిలబడి పోరాడుతున్నదన్నా ఆశాభావం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.



# పదవీ విరమణ పొందుతున్న వర్క్‌షాప్ ఉద్యోగికి ఘనంగా సన్మానం

(ప్రజాలక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)

భూపాలపల్లి, జూలై 31: స్థానిక సింగరేణి ఏరియా వర్క్ షాప్ లో అసిస్టెంట్ సూపరింటెండెంట్ గా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న బొద్దుల వెంకటయ్యను సింగరేణి యాజమాన్యం, సెక్రటేరియల్ స్టాఫ్, సింగరేణి గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం, వర్క్ షాప్ ఉద్యోగులు గురువారం ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. సింగరేణిలో 37 సంవత్సరాల సుదీర్ఘ సర్వీస్ చేసిన వెంకటయ్య 1988లో ఆర్జివన్ ఏరియా జిడికె.6 గనిలో బదిలీ వర్కర్ గా చేరి అంచెలంచెలుగా ఎదుగుతూ, అనంతరం గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో తన సేవలు అందించి, 2007 లో భుపాలపల్లి ఏరియాకు బదిలీ కావడం జరిగింది. భూపాలపల్లిలో కెటికె.8 గని, క్వాలిటీ డిపార్ట్ మెంట్, సివిల్ డిపార్ట్ మెంట్ లోతన సేవలు అందిస్తూ ఇటివల ఏరియా వర్క్ షాప్ కు బదిలీ కావడం జరిగింది. కాగా వెంకటయ్య సివిల్ డిపార్ట్ మెంట్ లో పనిచేస్తున్నప్పుడు తన ఉత్తమ సేవలకు గురింపుగా సింగరేణి యాజమాన్యం “ఉత్తమ ఉద్యోగి” అవార్డ్ ను కూడా ప్రధానం చేయడం జరిగింది. జూలై 31తో తన సర్వీస్ పూర్తి చేసుకుంటున్న వెంకటయ్యను ఏరియా వర్క్ షాప్ ఆవరణలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సింగరేణి యాజమాన్యం తరపున వర్క్ షాప్ డిజిఎం పర్లపల్లి అరుణ్ ప్రసాద్ ఆద్వర్యంలో అధికారులు గోకర వేణు, బానోత్ గోపినాద్, నీరటి శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది టార్జాన్, కల్లేపల్లి క్రిష్ణ స్వామి, గోమస సంజీవ్ కుమార్, ఏ.రాజేశ్ శర్మ, బోగ మోహన్ లు ఘనంగా సన్మానించారు. అనంతరం సింగరేణి గుర్తింపు సంఘమైన ఏఐటియుసి ఆద్వర్యంలో బ్రాంచి నాయకులు ఎం.రవి కుమార్ తో పాటు దాసరి శ్రీనివాస్, జి.కొమరయ్య, అబ్దుల్ ఖాధర్, ఈగ రమేష్, కాపు కొమురయ్య, గరిగె రమేష్, సాంబ రాజు, తొట్ల మల్లయ్య, గంపల రమేష్ తదితరులు వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. అలాగే ప్రాతినిధ్య సంఘమైన ఐ.ఎన్.టి.యు.సి. తరపున పిట్ సెక్రటరీ కూతురు కుమార స్వామి ఆద్వర్యంలో కేంద్ర, బ్రాంచి నాయకులు కొమిడి రాజి రెడ్డి, బి.సుధాకర్, ఎస్.కె.బాబు మియా లతో పాటు నాయకులు జి.సంజీవ్ కుమార్, శ్యాంసన్, తిరుపతి, జి.హేమ నాయక్, ఏ.సురేష్, రాంబాబు, ప్రశాంత్, కోట శ్రీనివాస్, రవి కుమార్ లు కూడా వెంకటయ్యను సన్మానించారు. కాగా భూపాలపల్లి ఏరియా సెక్రటేరియల్ స్టాఫ్ ఆద్వర్యంలో కూడా వెంకటయ్యను ఘనంగా సన్మానించి మెమోంటోను బహుకరించారు. సెక్రటేరియల్ స్టాఫ్ తరపున సన్మానించిన వారిలో దాసారపు సంజీవ్, సొప్పరి రాంచందర్, భోగ రమేష్, గంగినేని సతీష్, ఆకుల శ్రీనివాస్, రాణా ప్రతాప్, ప్రవీణ్, కె.క్రిష్ణ స్వామి, సంజీవ్ కుమారులతో పాటు అధిక సంఖ్యలో సెక్రటేరియల్ సిబ్బంది పాల్గొన్నారు. ఇంకా ఈ సన్మాన కార్యక్రమంలో ఏరియా వర్క్ షాప్ లోని అన్ని సెక్షన్ ల ఉద్యోగులు పాల్గొని వెంకటయ్యను సన్మానించారు.



# ఎన్టీపీసీ టౌన్ షిప్ లో వలస కార్మికుడి హత్య

## - మృతుడు మహారాష్ట్ర వాసిగా గుర్తింపు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, జూలై 31 : వంద రూపాయల అప్పుకోసం మద్యం మత్తులో జరిగిన ఘర్షణ ఒకరి హత్యకు దారి తీసిన సంఘటన ఎన్టీపీసీ పర్మనెంట్ టౌన్ షిప్ లో బుధవారం రాత్రి జరిగింది. ఇచ్చిన అప్పులో వంద రూపాయల బాకీ కోసం ఇద్దరి మధ్య జరిగిన గొడవలో సముదాయించిన వ్యక్తిని ఇనుప రాడ్డుతో తలపై మోదడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. తెలిసిన సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే.. ఎన్టిపిసి టౌన్షిప్ లో భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్న ఇద్దరు బాకీ విషయంలో గొడవ పడుతుండగా మహారాష్ట్ర చంద్రపూర్ కు చెందిన కార్మికుడు వినోద్ బోహాజ్ సొల్కర్ సర్ది చెప్పే ప్రయత్నం చేసాడు. కాగా వినోద్ నిద్రపోతుండగా నిందితుడు అతని తలపై రాడ్ తో బాదడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. గురువారం ఉదయం సమాచారం అందుకున్న ఎన్టిపిసి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రజారోగ్యంపై శ్రద్ధ పెట్టాలి కలెక్టర్

## - ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలి - నిజమైన అర్హులైన పేదలకు మాత్రమే ఇల్లు కేటాయించాం - ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి - పరిసరాలు పరిశుభ్రత ఫ్రైడే-డ్రై డే - కచ్చితంగా అమలు కావాలి - జిల్లాలో ఎరువులు పురుగు మందులు కొరతలేదు - రైతులకు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు - ఎరువులు పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు - అల్లాదుర్గం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ - గడి పెద్దాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, - ముస్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, - గ్రామంలో శానిటేషన్, పశు వైద్యశాల, ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీలించిన కలెక్టర్

(ప్రజాలక్ష్యం పతినిధి)

మెదక్, జూలై 31 : ప్రజారోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, నిజమైన అర్హులైన పేదలకు మాత్రమే ఇల్లు కేటాయించామని, పరిసరాల పరిశుభ్రత, ఫ్రైడే డ్రైడే కచ్చితంగా అమలు కావాలని, జిల్లాలో ఎరువులు పురుగు మందులు కొరకు లేదని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. గురువారం అల్లాదుర్గ్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా గడి పెద్దాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను పరిశీలించారు. స్టోర్, రక్త పరీక్ష గది, ఓపి రిజిస్టర్. పరిశీలించారు. జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాల నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఎంతమంది రోగులు వైద్య సేవలకు వస్తున్నారని వైద్యుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముస్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద లబ్దిదారులకు నీడ కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యం తో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే విధంగా లబ్దిదారులును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. త్వరిత గతిన ఇండ్లు నిర్మించుకొని సొంతింటి కల నెరవేర్చుకోవాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఫ్రైడే-డ్రై డే ఖచ్చితంగా అమలు చేయాలని , కలెక్టర్ పలు సూచన చేశారు. ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించారు. దుకాణదారులు నిబంధనలు పాటించాలని అన్నారు. స్టాకు రిజిస్టర్లు, కొనుగోలు చేసిన రైతులకు ఇస్తున్న రసీదులు పరిశీలించారు. ఎరువుల స్టాకు వివరాల బోర్డులు, ధరలు పట్టికను పరిశీలించారు. పట్టా లేని రైతులకు ఆధార్ ఆధారంగా అవసరం మేరకు యూరియా ఇవ్వాలని సూచించారు. ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పశుసంపద ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ ముసలాపూర్ పశువుల ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వాక్సిన్ నిల్వలు, తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పశువులకు అందించాల్సిన టీకాలు (వాక్సిన్లు) సమయానికి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వైద్య





సిబ్బందిని ఆదేశించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు రైతుల ఆర్థికాభివృద్ధి కూడా కొనసాగుతుందని పేర్కొన్నారు. అలాగే, అవసరమైన మందులు, టీకాలు అందుబాటులో ఉండేలా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయాలి

- పి. ప్రావిణ్య జిల్లా కలెక్టర్.
- ఓటరు తన ఓటు హక్కును సులువుగా
- వినియోగించుకునేందుకు వీలుగా జారి నక్షలు రూపొందించాలి
- సహాయ రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమీక్ష

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



సంగారెడ్డి, జూలై 31 : పటాన్చెరు నియోజక వర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును సులువుగా వినియోగించుకునేందుకు వీలుగా నజరీ నక్షలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పటాన్చెరు నియోజక వర్గం లోని సహాయ రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో నియోజక వర్గం లోని అన్ని పోలింగ్ కేంద్రాలకు నజరీ నక్షలు రూపొందించడానికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పటాన్చెరు నియోజక వర్గం అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సిబ్బంది ఆ పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటరు సులువుగా తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి వీలుగా నజరీ నక్ష లు రూపొందించాలన్నారు. నజరీ నక్సలు రూపొందించే సమయంలో సహజ సిద్ధమైన బౌండరీలు దాటకుండా రూపొందించాలని ఒక కాలనీ ఓటరు ,మరో కాలనీ దాటకుండా అదే కాలనీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా, ఒక గ్రామం ఓటరు ఆగ్రామ గ్రామం దాటకుండా తన గ్రామంలోని ఓటు హక్కు వినియోగించుకునేలా నజరీ నక్ష రూపొందించాలన్నారు. నజరీ నక్ష రూపొందించే సమయంలో సహజసిద్ధమైన బౌండరీలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. సహజ సిద్ధమైన బౌండరీల లోపల నజరీ నక్ష లు సిద్ధం చేయాలన్నారు. జిహెచ్ఎంసి పరిధి నజరే నక్ష మ్యాప్ ను ముందుగా సిద్ధం చేయాలని సూచించారు. ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలవకుండా మ్యాప్ ను సిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గంలోని ఒక పోలింగ్ కేంద్రం నుండి మరో పోలింగ్ కేంద్రాన్ని కలుపుతూ ఒక గ్రామం నుండి మరో గ్రామాన్ని కలుపుతూ నియోజకవర్గస్థాయి నజరే నక్షాను నాలుగు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. (ఈ మ్యాపులను వచ్చే సోమవారం లోపు నజరే నక్షలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.) ఎన్నికల సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను సరిచూసుకోవాలన్నారు. తప్పులు లేని ఓటరు జాబితాలు రూపొందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి, పటాన్చెరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి దేవుజా , కలెక్టరేట్ ఏ ఓ అంథోని , ఆయా మండలాల సహాయ రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ల, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజాలక్ష్యం

సంపాదకీయం

# ప్రధాన సమస్యలపూనా చర్చలు ఏవీ ?

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధిం చిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.. ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా... కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్ధమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభినందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్), ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్‌ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుం టున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు- వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంది.

# సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి

## - సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కొత్తగూడెం, జూలై 31: సింగరేణిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్/కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో అమలులో ఉన్న హైపవర్ కమిటీ వేతనాలను తక్షణమే అమలు చేయాలని ఏబీకేఎంఎస్ కార్యదర్శి, వేజ్ బోర్డు సభ్యులు పి.మాధవ నాయక్ డిమాండ్ చేశారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ సిఎస్‌పిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిఎంఎస్ సిఎస్‌పి పిట్ సెక్రెటరీ నర్సింగరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పి.మాధవ నాయక్ తో పాటు ఏబీకేఎంఎస్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు టీఎస్.పవన్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ యూనియన్‌లో నూతనంగా చేరిన రాజేష్, గుమ్మడి కృష్ణమూర్తి లకు హార్దిక స్వాగతం తెలిపారు. అనంతరం పి. మాధవ నాయక్ మాట్లాడుతూ..ప్రస్తుతం కోల్ ఇండియాలో అన్‌స్కిల్డ్ కార్మికుడికి రూ.1285, సెమిస్కిల్డ్ కార్మికుడికి రూ.1317, స్కిల్డ్ కార్మికుడికి రూ.1383 చొప్పున రోజువారీ వేతనాలు చెల్లిస్తుండగా, తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం రూ.480 మాత్రమే చెల్లించడమనేది దారుణ శ్రమదోపిడిని సూచిస్తోందని విమర్శించారు. గత 12 ఏళ్లుగా కనీస వేతనాల చట్టానికి




సవరణ జరగకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని, ఇది 1975 నాటికి పరిశ్రమల జాతీయీకరణకు ముందు జరిగిన శ్రమదోపిడీని తలపిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు కూడా సంస్థ ఉత్పత్తి, లాభాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్నందున, వార్షిక బోనస్, కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు, వార్షిక సెలవులు, గ్రాచ్యుటీ, ఇతర సామాజిక భద్రతల విధానాలు అందించాల్సిన అవసరం ఉందని స్పష్టంగా ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా, సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను మరమ్మతులు చేసి, వాటిని ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కేటాయించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మొగిలిపాక రవి, ఉట్ల గణేష్, సంగం చందర్, రాజమౌళి, అలీ ప్రకాష్, శ్యామ్యూల్, ఇనపనూరి నాగేశ్వరరావు, రాకేష్, సింగారి శ్రీనివాస్, వీరవసంత్, కొండేటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతుని వేధించిన సింగరేణి అధికారులపై చర్యలు తీసుకోవాలి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఇల్లెందు, జూలై 31: పాత పూసపల్లి గ్రామానికి చెందిన గిరిజన రైతు బానోత్ శంకర్ ను దౌర్జన్యంగా నిర్బంధించి తీసుకుని వెళ్ళడమే కాకుండా, కులం పేరుతో దూషించిన సింగరేణి ఎస్ అండ్ పిసి అధికారి, సింగరేణి ఎస్టేట్స్ అధికారి మీద చర్యలు తీసుకోవాలని ఏడుగురు గిరిజన రైతులు డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు నియోజకవర్గంలోని పాత పూసపల్లి శివారులో తమకు వ్యవసాయ భూములు ఉన్నాయని, గత 50-60 సంవత్సరాలుగా, మా తాతల, తండ్రులు కాలం నుండి ఈ వ్యవసాయ భూములను సేద్యము చేసుకొంటున్నామని రైతులు చెప్పారు. అయితే, నూతనంగా ఏర్పాటు చేయబోయే పూసపల్లి సింగరేణి జేకే ఓసీలో తమ భూములు కోల్పోతున్నామని, అందులో నుండి ఏడు ఎకరాల భూమికి సంబంధించి తమకు (ఏడుగురికి) మాత్రమే తహసిల్దార్ నోటీస్ లు ఇచ్చారని తేజావత్ లాలు, యెట్టి హరికృష్ణ, బానోత్ నరేష్, బానోత్ రమేష్, మాన్సింగ్, తేజావత్ శ్రీకాంత్, తేజావత్ నాగులు చెప్పారు. గురువారం నోటీసులు అందని మిగతా రైతులైన బాణోత్ గణేష్, తేజావత్ అనితతో పాటు అందరూ భూమిని దుక్కి దున్నుకుంటుండగా సింగరేణి ఎస్ అండ్ పీసీ వాళ్ళు చేనులోకి వచ్చి గిరిజన రైతు బాణోత్ శంకర్ ని దౌర్జన్యంగా నిర్బంధించి బొలెరో వాహనంలో బలవంతముగా ఎక్కించుకొని తీసుకుని వెళ్ళారని వారు అరోపించారు. బాణోత్ శంకర్ ని ఎస్ అండ్ పీసీ ఆఫీస్ కి తీసుకెళ్లి గదిలో నిర్బంధించి, మళ్ళీ అదే బొలెరో వాహనంలో తహసిల్దారు ఆఫీసుకి తీసుకువచారన్నారు. అంతే కాకుండా, రైతులపై దుర్భాషలు మాట్లాడి, మీరు రేపు చెను దగ్గరికి వస్తే బుల్డోజర్ తో తొక్కిస్తామని, తమను కులం పేరుతో దుషించారని రైతులు అరోపించారు. తమను కులం పేరుతో దూషించడమే కాకుండా, దౌర్జన్యంగా నిర్బంధించిన సింగరేణి అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్

## - పాక్‌తో కలసి చమురు నిల్వల అభివృద్ధి

## - పాక్ ఎప్పటికైనా భారత్‌కు చమురు విక్రయించగలదని వ్యాఖ్య

వాషింగ్టన్, జూలై 31 : భారత్‌పై కత్తికట్టిన ట్రంప్ పాక్‌ను దువ్వే ప్రయత్నంలో ఉన్నారు. పాకిస్తాన్‌తో కలిసి చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి పనిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా పాకిస్తాన్ ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మవచ్చని పేర్కొన్నారు. పాకిస్తాన్‌తో మేము ఇప్పుడే ఒక ఒప్పందాన్ని చేసుకున్నాం. దీని ద్వారా పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్ వారి భారీ చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తాయి. ఈ భాగస్వామ్యానికి నాయకత్వం వహించే చమురు కంపెనీని మేము ఎంచుకునే పక్రియలో ఉన్నాము. బహుశా వారు ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మే అవకాశం ఉందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశంపై 25శాతం సుంకం, భారత్, రష్యన్ సైనిక పరికరాలు, ఇంధన కొనుగోలుపై అదనపు జరిమానా ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే పక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వామ్యం కొనసాగేందుకు ఉపయోగ పడుతుందన్నారు. టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈసందర్భంగా మరోసారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా, డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు. కానీ, అది జరగనివ్వనని స్పష్టంచేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

# యూపిఐ లావాదేవీలపై ఛార్జీలు

## - ఎట్టకేలకు తప్పదంటూ ప్రకటించిన ఐసిఐసిఐ?

న్యూఢిల్లీ, జూలై 31 : యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు- ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్ పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు- సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు- నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు- ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.



# సిపిఎం పార్టీ సీనియర్ నేత దేవులపల్లి మోహన్ రావు మృతికి సంతాపం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఇల్లెందు, జూలై 31: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులోని వినోభా కాలనీ సీపీఎం శాఖ సభ్యులు, మున్సిపల్ వర్కర్ దేవులపల్లి మోహన్ రావు గురువారం మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా సిపిఎం కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజె రమేష్, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, ఇల్లెందు మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, మండల కమిటీ, పార్టీ సభ్యులు నివా ళ్లు అర్పించి, మోహన్ రావు మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ ఆయన మరణం పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ సంతాపం తెలిపిన వారిలో పార్టీ మండల నాయకులు తాళ్లూరి కృష్ణ, సంధ్య, మరియా, కొడెం బోస్, వజ్జా సురేష్, సుడిగాలి వెంకటనర్సయ్య, ఎం.లక్ష్మి, కదారి వెంకటమ్మ, తాండ్ర కాంతమ్మ, సోమలక్ష్మి, యాకమ్మ, మమతలు ఉన్నారు.



# మంచిరేవులలో చిక్కిన చిరుత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 31 : గత 12 రోజులుగా అధికారులకు కంటి మీద కునుకులేకుండా చేసిన చిరుతపులి ఎట్టకేలకు చిక్కింది. మంచిరేవులలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత పడిందని అధికారులు ప్రకటించారు. దీనిని నల్లమల్ల అడవిలో వదిలిపెట్టను న్నట్లు తెలిపారు. నగర శివారులో గత రెండు వారాలుగా చిరుత సంచారం జనాలను భయాందోళనకు గురి చేస్తూ వచ్చింది. మృగవని పార్క్ గ్రేహౌండ్స్ పరిధిలో చిరుత సంచారం కలకలం రేపింది. దీనిని బంధించేందుకు 8 ట్రాప్ కెమెరాలు, 4 బోనులు ఏర్పాటు- చేశారు అధికారుల. అయినా అది చిక్కకుండా అధికారులను ముప్పు తిప్పలు పెట్టింది. ఈ క్రమంలో గత అర్ధరాత్రి దాటాక మొయినాబాద్ ఎకోటిక్ పార్క్‌లో ఏర్పాటు- చేసిన బోనులో చిరుత చిక్కింది. దీనిని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి పెడతామని అధికారులు తెలిపారు.

# సరోగసి పేరుతో సృష్టిలో మోసాలు

## - రిమాండ్ రిపోర్టులో వెల్లడించిన పోలీసులు

హైదరాబాద్, జూలై 31 : సృష్టి యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో దారుణాలు సాగించిన డాక్టర్ నమ్రత కేసులో అనేక అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఐవిఎఫ్ కోసం వచ్చిన వారిని సరోగసీ వైపు దారిమళ్లించి లక్షలు దండుకున్నట్లు గుర్తించారు. నమ్రతను 5 రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన కీలక అంశాలను పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. సరోగసీ చేయకపోయినా చేసినట్లు నమ్మించి పలువురు దంపతులను మోసం చేశారని.. ఈ విషయాన్ని డాక్టర్ నమ్రత అంగీకరించారని పేర్కొన్నారు. రాజస్థాన్ దంపతులనూ సరోగసీ విషయంలోనూ నమ్రత మోసం చేశారు. వాళ్లు డీఎన్ఏ పరీక్షల నివేదికలు కావాలని అడగడంతో.. విషయం బయట పడుతుందని తప్పించుకున్నారు. కొన్ని రోజుల సమయం ఇస్తే తప్పును సరిదిద్దుతామని వారికి చెప్పారు. వినకపోవడంతో తన కుమారుడితో రాజస్థాన్ దంపతుల్ని బెదిరించారు. సరోగసీ పేరుతో 'సృష్టి'సెంటర్ చాలా మోసాలు చేసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే వారిని సరోగసీ వైపు మళ్లించి డబ్బులు దోచుకున్నారు. ఏపీలో కొంతమంది ఏఎన్ఎంల సహాయం కూడా తీసుకున్నారు. గాంధీ ఆస్పత్రి అనస్థీషియన్ డాక్టర్ సదానందం వీరికి పూర్తిస్థాయిలో సహకరించారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

# రోహింగ్యాలు చొరబాటుదారులా..శరణార్థులా?

## - కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, జూలై 31 : రోహింగ్యాల విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆసక్తికర ప్రశ్నలు అడిగింది. రోహింగ్యాల విషయంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. రోహింగ్యాలను శరణార్థులుగా ప్రకటించేందుకు అర్హులేనా? అని ప్రశ్నించిన సుప్రీంకోర్టు.. అసలు రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేల్చాలని ఆదేశించింది. ఒకవేళ రోహింగ్యాలు చొరబాటుదారులైతే బహిష్కరిస్తున్నారా? అని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, రోహింగ్యాల బహిష్కరణకు కేంద్రం, రాష్ట్రాలు తీసుకున్న చర్యలేంటని కూడా అత్యున్నత న్యాయస్థానం కేంద్రాన్ని కోరింది. న్యాయమూర్తులు సూర్యకాంత్, దీపంకర్ దత్తా ఇంకా ఎన్.కోటీశ్వర్ సింగ్ లతో కూడిన బెంచ్ ఈ అంశంపై విచారణ జరిపింది. రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేలాక ఇతర సమస్యలు, పర్యవసానాల గురించి మాట్లాడవచ్చని అభిప్రాయపడింది. ఒకవేళ రోహింగ్యాలు శరణార్థులుగా ప్రకటిస్తే, వారికి ఏ రక్షణలు లేదా హక్కులు ఉన్నాయో చెప్పాలని బెంచ్ ప్రశ్నించింది. అక్రమ వలసదారులైతే, వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహిష్కరించే చర్య సరైనదేనా? వారిని నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్‌పై విడుదల చేయవచ్చా.. అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రోహింగ్యాల నిర్బంధమే కీలక అంశమని పిటిషనర్ల తరఫున న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. రోహింగ్యాలకు సంబంధించి దాఖలైన అనేక పిటిషన్లను మూడు విభాగాలుగా విభజించి విచారణ చేపడతామని పేర్కొంది.





# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు

## - సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, జూలై 31 : విద్యారంగాన్ని బలోపేతం చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన ఉద్యోగులకు షోకాజ్ నోటీస్, స్థానచలనం చర్యలు తీసుకోవడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. గురువారం జిల్లాలోని బోథ్ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంట మనిషి సుకుమాబాయి, కామాటి సావిత్రిబాయి లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు సి.ఆర్.టి. లాల్ సింగ్ కు స్థానచలనం కోసం చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ బోథ్ బాలుర వసతి గృహం విద్యార్థులు చేసిన ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని స్టాక్ రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు పట్టిక, కూరగాయలు, వంట సామాగ్రి, విద్యార్థులకు అందిస్తున్న మెనూ, త్రాగునీరు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించడం పరిశీలించి, పాఠశాలలో మరుగుదొడ్లు సరిగా లేనందున ఒక్కరోజులో మరమ్మత్తులు చేయాలని ఎ.ఈ. సునీల్ ను ఆదేశించారు. ఫ్యాన్లు సరిగా రాకపోవడంతో సాయంత్రంలోగ మరమ్మత్తు చేయించాలనివ సతి గృహ పర్యవేక్షకుడు నామ్ దేవ్ ను ఆదేశించారు. విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన సి.ఆర్.టి. ను వేరే ప్రాంతానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించకపోవడంతో కుక్, కామాటీలకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యాధుల వ్యాప్తిని నివారించడంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వర్షపు నీరు నిలువ లేకుండా తొలగించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సబ్జెక్టుల వారీగా విద్యాబోధన చేయడంతో పాటు ప్రతి రోజు స్టోర్ రూమ్, వంటగది శుభ్రంగా ఉండేలా చూడడంతో పాటు విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి సబ్జెక్టుల వారీగా విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరీక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డుతో సింగరేణి కార్మికుల అవస్థలు

## - నాలుగు నెలలుగా ఎదురుచూపులే



(ప్రజాలక్ష్యం బ్యూరో)

మంచిర్యాల, జూలై 31 : సింగరేణి సంస్థలో ఏళ్లుగా పని చేసి, అనారోగ్యం దృష్ట్యా కుటుంబీకులను కొలువులో పెట్టించేందుకు కార్మికులు వారసత్వ ఉద్యోగం కోసం మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్నారు. మెడికల్ అన్ఫిట్ పొందిన కార్మికులకు సంస్థ నాలుగు నెలలుగా తొలగింపు పత్రం ఇవ్వకుండా వేదనకు గురి చేస్తోందని అన్ఫిట్ పొందిన కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంస్థవ్యాప్తంగా 185 మంది కార్మికులు రెండేళ్ల ఉద్యోగ పరిమితి ఉండగానే ముందస్తుగానే వారసత్వ ఉద్యోగం కుటుంబీకులకు పెట్టించేందుకు మెడికల్ అన్ఫిట్ పెట్టుకున్నారు. వైద్య పరీక్షల తర్వాత దాదాపు 130 మంది కార్మికులు మెడికల్ అన్ఫిట్ పొందారు.

**తొలగింపు పత్రాలు రాక :** మెడికల్ అన్ఫిట్ పొందిన కార్మికులకు వారు చేసిన గనుల్లో పనుల తొలగింపు పత్రాలు ఇస్తారు. ఆ పత్రం పొందిన తర్వాతనే కార్మికుడికి రావాల్సిన బెనిఫిట్, పింఛను సౌకర్యం సంస్థ కల్పిస్తుంది. 130 మందికి బెనిఫిట్ రాక దాదాపు నాలుగు నెలలు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. మెడికల్ అనిఫిట్ పొందిన కార్మికులపై విజిలెన్స్ విచారణ పేరిట కాలాన్నీ గడుపుతూ తొలగింపు పత్రం ఇవ్వకుండా, ఇటు ఉద్యోగం లేక, వేతనాలు రాక అవస్థలు పడుతున్నామని కార్మికులు వాపోతున్నారు. కుమారులు, కుమార్తెలు, అల్లుళ్లకు వారసత్వ ఉద్యోగం వస్తుందని, ఇది వరకు చేసిన ఉద్యోగాలను వదులుకొని వస్తే తీరా సింగరేణి కొలువు రాక.. ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు.

**ఓ కార్మికుడి వేదన:** మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని ఓ గనిలో పని చేసే కార్మికుడు అనారోగ్య సమస్యతో విధులు నిర్వర్తించే పరిస్థితి లేక మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్నారు. నాలుగు నెలల కిందట వైద్య పరీక్షల తర్వాత అన్ఫిట్ పొందారు. తన ఉద్యోగం కుమారుడికి ఇప్పించాలని ఆశపడి అతడిని సాఫ్ట్వేర్ కొలువు మాన్పించి రప్పించుకున్నారు. బెనిఫిట్ నిధులతో కుమార్తె వివాహం చేయాలని భావించి సంబంధం కుదుర్చుకున్నారు. నాలుగు నెలలైనా తొలగింపు పత్రం రాలేదు. కుమారుడు కొలువు వదులుకొని ఖాళీగా ఉం టున్నాడు. వివాహ సమయం దగ్గర పడటంతో కార్మికుడు వేదన అనుభవిస్తున్నాడు.

# గాంజా గస్తీకి సిద్ధమైన నిర్మల్ పోలీసు అక్కలు



(ప్రజాలక్ష్యం బ్యూరో)

మంచిర్యాల, జూలై 31 : నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ పోలీసు అక్కలుగా పనిచేస్తున్న మహిళా పోలీస్ సిబ్బందితో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గత ఆరు నెలలుగా కేజీబీవి పాఠశాలల్లో పోలీసు అక్కలు నేరుగా పిల్లల చెంతకు వెళ్ళి, నెలలో ఒకరోజు వారితో గడిపి విద్యార్థుల సాధక బాధకాలను తెలుసుకుంటూ, పిల్లలతో మమేకమై, ఆనందంగా, ఉత్సాహంగా సమయం గడుపుతూ, వారితో కలసి భోజనం చేసి, విద్యార్థుల్లో నమ్మకం, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా పోలీసు అక్కలు తమ పాత్రను నిబద్ధతతో నిర్వహించాలని.. అదే నిబద్ధతతో "పోలీస్ అక్కలు తమ స్టేషన్ పరిధిలో, గంజాయి సంబంధిత కార్యకలాపాలను నిర్మూలించడంలో చురుకుగా పాల్గొనాలి". మాదక ద్రవ్యాల నిర్మూలన పై పోలీసు అక్కలు ముఖ్యంగా యువతకు అవగాహన కార్యక్రమాలు కల్పించి, యువతను చైతన్య పరచాలని సూచించారు. "పోలీసు అక్క విధులను ఎలా అయితే నిబద్ధతతో నిర్వహిస్తున్నారో అదే విధంగా మిషన్ గాంజా గస్తీ కూడా మహిళా అధికారుల దైనందిన పోలీసింగ్లో భాగంగా మారాలి" అని స్పష్టం చేశారు. ఈ సమీక్ష అనంతరం గంజా గస్తీ ప్రచారంలో పాల్గొననున్న పోలీస్ అక్కలకు బ్యాడ్జిలు, బ్యాగులు, టీ–షర్టులు పంపిణీ చేశారు..

# సన్న బియ్యంను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, జూలై 31 : ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యం ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని సిర్పూర్ – యు మండలం మహాగాం రైతు వేదికలో సిర్పూర్ – యు, లింగాపూర్ మండలాల నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ లతో కలిసి హాజరై లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తుందని, ఈ క్రమంలో రేషన్ కార్డుదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజా పాలనా కార్యక్రమంలో నూతన రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన పేదవారికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సిర్పూర్ – యు మండలానికి 241 నూతన రేషన్ కార్డులు, లింగాపూర్ మండలానికి 304 నూతన రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల చేరికతో 25 రేషన్ కార్డుల మంజూరు పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, అర్హత కలిగి ఇంకా రేషన్ కార్డులు రానివారు,



కుటుంబ సభ్యుల పేర్లు రేషన్ కార్డులను చేర్చేందుకు మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నట్లయితే సంబంధిత తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది విచారణ జరిపి అర్హులైన వారికి కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకు ముందు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అవుట్ పేషంట్ల రిజిస్టర్, ఔషధ నిల్వల గది, వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి చికిత్స కోసం వచ్చిన విద్యార్థినుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు వైద్య చికిత్సలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రహ్లాద్, సహాయ పౌరసరఫరాల శాఖ అధికారి సాదిక్, రెవెన్యూ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రమాదకరంగా హోర్డింగ్ లు

(ప్రజాలక్ష్యం బ్యూరో)

మంచిర్యాల, జూలై 31 : వర్షాకాలం ఈదురుగాలుల సమయంలో హోర్డింగులు, ఫ్లెక్సీలు ఎక్కడ కూలి మీద పడతాయోనన్న భయం పట్టణ, నగరప్రాంతవాసులను వెంటాడుతోంది. గతంలో పలు నగరాల్లో జరిగిన హోర్డింగులు ప్రమాదాల్లో పలువురు మృత్యువాతపడిన ఘటనలు లేకపోలేదు. అలాంటి ఘటనలు జరగకుండా ఉండాలంటే అధికారులు దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**విచ్చలవిడిగా ఏర్పాటు..**

జిల్లాలో మంచిర్యాల నగరపాలక సంస్థతో పాటు మున్సిపాల్టీల్లో నిబంధనలకు విరుద్ధంగా హోర్డింగులు, ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై పురపాలక యంత్రాంగం పర్యవేక్షణ అంటూ ఏమీ ఉండటం లేదు. పైగా అంచనాకు తగ్గట్టు ఆదాయాన్ని సమకూర్చుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ముఖ్యంగా ఫ్లెక్సీల గడువు తర్వాత వాటిని తొలగించే క్రమంలో ఆలస్యం చేయడంతో సగం పాటు చిరిగి అలాగే ఉంటున్నాయి. ఈదురుగాలులు వీచే క్రమంలో చిరిగిన ఫ్లెక్సీలు వాహన దారులపై పడితే ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. ప్రధానంగా హోర్డింగుల ఏర్పాటుపై నియంత్రణ, నిర్వహణలో పురపాలక యంత్రాంగాలపై మితిమీరిన రాజకీయ జోక్యం, ప్రముఖ సంస్థల ఒత్తిళ్లు తొలగితేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే అభిప్రాయం ప్రజల్లో నెలకొంది. రాజకీయపార్టీలు, శుభకార్యాల నిర్వాహకులు, కొందరు వ్యాపారులు ఎలాంటి అనుమతుల్లేకుండా, ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేస్తున్నారు.




# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

## – జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

అసిఫాబాద్ టౌన్, జూలై 31 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు సమాజ విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని అభివృద్ధి చేసే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో కళాశాలలో విద్యార్థులకుఎలాంటి అసౌకర్యం కలగ కుండా సదుపాయాలు కల్పించడంతో పాటు నిష్ణాతులైన అధ్యాపకులతో విద్యాబోధన అందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కళాశాలలో చేయవలసిన మరమ్మత్తులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆర్. ఆర్. కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ప్రభుత్వం నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, లబ్ధి పొందిన వారు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు.





# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

## - ఎస్పీ కాంతిలాల్ పాటిల్

## - ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, జూలై 31 : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి జులై 31 వ తేదీ నుండి ఆగస్ట్ 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. 30 పోలీస్ యాక్ట్– 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి/ఎఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని, ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు. చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం : జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, జూలై 31 : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నూతన, కుటుంబ సభ్యుల చేర్పులతో రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్లతో కలిసి హాజరై లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, వివాహం అయినవారు, పిల్లల పేర్లను రేషన్ కార్డులలో నమోదు కొరకు మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నట్లయితే తహసిల్దార్, సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జైనూర్ మండలానికి 913 నూతన రేషన్ కార్డులు, 1 వేయి 595 మంది సభ్యుల పేర్లు రేషన్ కార్డులలో నమోదు చేసి రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తుందని, లబ్ధిదారులు సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరడంలో రేషన్ కార్డులే ప్రామాణికంగా నిలుస్తాయని తెలిపారు. అనంతరం జైనూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చేయూత పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని సందర్శించారు. తపాల శాఖ ద్వారా పింఛన్ పంపిణీ చేపడుతున్నందున పింఛన్దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వృద్ధాప్య పింఛనుదారులకు నీడ, త్రాగునీటి వసతి కల్పించాలని, ఎక్కువసేపు పింఛనుదారులను త్వరగా పంపిణీ చేసి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు సందర్శించి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, జులై 31 : కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉన్న సమయంలో విద్యార్థులను హైదరాబాద్ లో గల టీ–హబ్, వి–హబ్ సందర్శనకు తీసుకెళ్లామని ఇప్పుడు కూడా ఆగస్ట్ 14,వ తేదీ రోజు హైదరాబాద్ టి–హబ్ విసిట్ కు మెట్ పల్లి, కోరుట్ల డిగ్రీ కాలేజ్ ల నుండి వందమంది విద్యార్థులను సందర్శన తీసుకువెళ్తున్నామని తెలిపారు. దాంట్లో భాగంగా పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించినట్లు తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో రాణించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కళాశాల వద్ద బస్సు ఆపడం లేదని ఎమ్మెల్యేకు వివరించగా, జగిత్యాల ఆర్ఎంతో మాట్లాడి అక్కడ బస్సు ఆపి విద్యార్థులకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.






# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల (గంభీర్‌రావుపేట), జూలై 31 : మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కేకే మహేందర్ రెడ్డి లతో కలిసి గంభీర్ రావు పేట మండలం లింగన్న పేట గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిపే 3వ పెట్రోల్ బంక్ ప్రారంభించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమం ఎజెండాగా ఇందిరమ్మ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని అన్నారు.ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా ప్రపంచం కొనియాడేలా ఇందిరమ్మ పాలన చేసిందని అన్నారు. బ్యాంకుల జాతీయకరణం, గరిబీ హటావో నినాధంతో ప్రత్యేక కార్యక్రమాలు, కూడు,గుడు,గుడ్డ అమలు, దళితులకు భూ పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. పేద ప్రజల, మిడిల్ క్లాస్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ వారి అభ్యున్నతికి పని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు ప్రజల ప్రయోజనాలు పట్టించుకోలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో నిర్మించిన శ్రీరాంసాగర్, మానేర్, నాగార్జున సాగర్, కడెం, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులు నేటికి ప్రజలకు సేవలు అందిస్తున్నాయని అన్నారు. రైతును రాజు చేసేందుకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను ప్రారంభించామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు పథకం ప్రారంభించి రెండు సార్లు ఇప్పటికే చెల్లింపులు చేశామని అన్నారు. గత పాలకులు వడ్డీ లేని రుణాల లబ్ది మహిళలకు ఎగొట్టిందని ఆయన విమర్శించారు. మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకేపి ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించడంతో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, మన జిల్లాలో ఒక పెట్రోల్ బంక్ దివ్యాంగుల ద్వారా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా నడిపే పెట్రోల్ బంక్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నారాయణ పేట జిల్లాలో మొదటి సారి ఫ్రారంభిఝచారని, అనంతరం సంగారెడ్డి జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటైందని, రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిచే 3వ పెట్రోల్ బంక్ సిరిసిల్ల జిల్లాలో ప్రారంభించామని అన్నారు. రాబోయే 3 నెలలో మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెట్రోల్ బంక్ ద్వారా లక్షల రూపాయల ఆదాయం వస్తుందని, ఆ నిధులను రివాల్వింగ్ ఫండ్ లో పెట్టి బాగా వినియోగించుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను త్వరగా పూర్తి చేయడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ ఆదికారి లక్ష్మీ రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ లక్ష్మి, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన అధికారులకు వీడ్కోలు

## - జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

## - మంచిర్యాల డిసిపి భాస్కర్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, జూలై 31 : పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ హాజరై పదవీ విరమణ పొందుతున్న ముగ్గురుహా పోలీసు అధికారులు, కుటుంబ సభ్యులతోహాకలిసి శాలువాలు, పూలమాలలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఈ రోజు పదవీ విరమణ పొందిన అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు 1991వ సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి ఆర్‌ఎస్‌ఐగా ఎంపికై అంచెలంచెలుగా పదోన్నతి పొందారు. సంఘవిద్రోహశక్తులతో పోరాడి యాంటి ఎక్స్ మిస్ట్ ఆపరేషన్ లో విధులు నిర్వహించారు. ఇన్స్పెక్టర్ ఎన్.నరేష్ బాబు 1983వ సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది 42 సంవత్సరాల 2 నెలలపాటు సుదీర్ఘ కాలంహావిధులు నిర్వర్తించారు. ఆర్‌ఎస్‌ఐ జే.సమ్మయ్య 1984లో కానిస్టేబుల్ గా పోలీసు డిపార్ట్మెంట్ లోకి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి 41 సంవత్సరాల 6 నెలలు హావిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ..గతంలో అత్యంత క్లిష్ట పరిస్థితులలోనున్న పోలీసు వ్యవస్థలో సంఘవిద్రోహశక్తులతో పోరాడి, కీలక విధులను నిర్వహించి, ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని, తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్నా కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సగౌరవంగా సాగనంపారు. ఇంకా ఈ కార్యక్రమంలో 13వ బెటాలియన్ కమాండెంట్ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, వామన మూర్తి, సూపరింటెండెంట్లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి హరీష్, కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం లక్ష్యాలను పూర్తిగా సాధించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, జూలై 31 : భవిష్యత్తు తరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం 2025 కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో గీత కార్మికుల సంక్షేమంలో భాగంగా 400 తాటి మొక్కలు నాటడంతో పాటు గీత కార్మికులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు తరాలకు సహజ సిద్ధమైన, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే లక్ష్యాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, ప్రజలు తమ ఇండ్లలో మొక్కలు నాటి పరిరక్షించాలని తెలిపారు. మండలంలోని పొక్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా 200 మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల పరిధిలో కూరగాయల మొక్కలను అభివృద్ధి చేసి తాజా కూరగాయలు పొందేందుకు ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను ప్రారంభించారు. పాఠశాలలోని వంటశాల, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో నాణ్యమైన, పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వివిధ సబ్జెక్టులలో పలు ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో చదవాలని, ఉన్నత స్థానాలలో నిలువాలని అన్నారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటులో భాగంగా అనువైన ప్రదేశం కొరకు స్థల పరిశీలన చేశారు. పల్లెదవాఖానా ఆయుష్ భారత్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మండలంలోని అంగ్రాజ్ పల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని, సమయానుసారంగా చేసుకోవలసిన పరీక్షలు, తీసుకోవలసిన మందులు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లల వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, వ్యాక్సినేషన్ కొరకు దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదని, ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని తహశీల్దార్ మల్లిఖార్జున్ తో కలిసి సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించే రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, జూలై 31 : 2025-26 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో మొదటి తరగతిలో ప్రవేశం కొరకు షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట నందు జిల్లాకు 2 సీట్లు కేటాయించడం జరిగిందని, అభ్యర్థులు జిల్లా వాసులై జూన్ 1,2018 నుండి మే 31, 2019 మధ్య జన్మించి ఉండాలని, జనన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా మీ-సేవ, మున్సిపల్, కార్పొరేషన్, తహశీల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండాలని, కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా విద్యార్థి పేరిట జారీ చేయబడినదై ఉండాలనితెలిపారు.వార్షికఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు కుల, ఆదాయ, జనన ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఇతర ధృవపత్రాలతో ఆగస్టు 8వ తేదీ సాయంత్రం 5గంటలలోగా దరఖాస్తు సమర్పించాలని, ఆగస్టు 10వ తేదీన నియామక కమిటీ ద్వారా లాటరీ పద్ధతిన అభ్యర్థులనుఎంపిక చేయడంజరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులములఅభివృద్ధిశాఖకార్యాలయంలో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# సకాలంలో జీవాలకు టీకాలను వేయించాలి

## - జిల్లా కలెక్టర్ హనుమంతరావు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, జూలై 31 : జీవాలకు తప్పనిసరిగా నీలి నాలుక, మూతి వాపు టీకాలు వేయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో గొర్రెలకు వేసే ఉచిత బ్లూటాంగ్ వ్యాక్సిన్ క్యాంపును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 29 నుండి ఆగస్టు 8 వరకు ప్రభుత్వం ఉచితంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మూతి వాపు వ్యాధి నివారణ టీకాల్లో బాగంగా వంగపల్లి గ్రామంలో గొర్రెల కాపరి అయిన కొమురయ్యకి సంబంధించిన గొర్రెలకు గురువారం వాక్సిన్ వేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలం కావడంతో మూగజీవాలకు వ్యాధులు ప్రబలకుండా కాపరులు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. పశువైద్య డాక్టర్లు సకాలంలో వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో క్యాంపులు నిర్వహించి సకాలంలో జీవాలకు టీకాలు వేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు.

# నవంబర్ నాటికి టీబిపరీక్ష నిర్వహణ పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



రామగుండం, జులై 31 : టీబీ వ్యాధి సోకే అవకాశం ఉన్న జనాభాను గుర్తించి నవంబర్ లోపు వారి స్క్రీనింగ్. వ్యాధి నిర్ధారణ పరీక్షల నిర్వహణ పూర్తి చేయాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పాలకుర్తి మండలం బసంతనగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనకి నిర్వహించి పీహెచ్‌ఎస్సిలో ఉన్న వార్డులో ల్యాబ్‌లను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. ఎన్‌సిడి సర్వే ద్వారా గుర్తించిన మధుమేహం, బీపీ, వ్యాధిగ్రస్తులు మందులు సక్రమంగా వాడుతున్నారో లేదు రెగ్యులర్ ఫాలో ఆఫ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట వైద్య అధికారులు డాక్టర్ సరలి డాక్టర్ లక్ష్మి భవాని తదితరులు ఉన్నారు

# ఆయిల్ ఫామ్ తో అన్ని లాభాలే



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, జులై 31 : ఆయిల్ ఫామ్ తోటల సాగుతో రైతులకు ఆర్థికపరంగా అనేక లాభాలు ఉన్నాయని ఆయిల్ ఫామ్ సాగు కోసం రైతులు ముందుకు రావాలని పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ కోరారు. బుధవారం పాలకుర్తి మండలం కన్నాల గ్రామ శివారులో 2022-23 సంవత్సరంలో వేసిన ప్లాంటేషన్ తోట భూక్య బాల్ నాయక్ రైతు క్షేత్రంలో ప్లాంటేషన్ ఆఫీసర్‌తో కలిసి మొదటి పూత తీసివేసే కార్యక్రమంలో భాగంగా పరిశీలించామని మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ కుమార్ అన్నారు ఈ రైతు క్షేత్రంలో ఇప్పుడిప్పుడే మొదటి పూత నూతన గెలలు రావడం మొదలయ్యాయని ఇవి మరో రెండు నెలల్లో మార్కెట్లో పూర్తిస్థాయిలో గెలలు మొదలై అమ్మకానికి వస్తాయని మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ కుమార్ అన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ తోటల పెంపకంతో అధిక దిగుబడి రాబడి పొందవచ్చునని తోటల పంపకానికి రైతులు ముందుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# మృతుల కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ చేయూత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, జూలై 31 : ఆలేరు పట్టణంలో ని 1వ వార్డుకు చెందిన సాగలక్ష్మీ , దొనకొండ నర్సుభాయ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ తరుపున బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత దృష్టికి తీసుకువెల్లగా బీర్ల ఫౌండేషన్ సహకారంతో మృతుల కుటుంబాలకు 50 కిలోల బియ్యం బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్. ఆలేరు ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి. దోనకొండ కృష్ణ. పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



నిర్మల్, జూలై 31 : ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు, వైద్యులను, సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించి పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఆర్డీఓ కోమల్ రెడ్డి,మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్నాథ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం


## - వినియోగించుకోవాలని కోరిన యాజమాన్యం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, జూలై 31 : సంస్థ ఉద్యోగుల ఆరోగ్యం కోసం సింగరేణి సీ,ఎండి బలరామ్ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో హైదరాబాద్ కేర్ హాస్పటల్‌కు చెందిన సూపర్ స్పెషాలిటి వైద్యులతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం జరుగుతుందని ఆర్జీ-1 అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో కార్డియాల జిస్ట్, న్యూరాలజిస్ట్, మెడికల్ గ్యాస్ట్రాలజిస్ట్, యూరాలజిస్ట్ స్పెషలిస్టులు హాజరై అవసరమైన పరీక్షలు, చికిత్స అందిస్తారని తెలిపారు. ఆసక్తిగల సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఈ నెల 2వ తేదీలోగా మెడికల్ కార్డ్‌లతో సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

# పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతర కృషి

## - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ధర్మపురి, జూలై 31 : పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి, నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం లోని బుగ్గారం మండల కేంద్రంలో స్థానిక పోచమ్మ ఫంక్షన్ హాల్లో గురువారం ప్రభుత్వం నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పాల్గొని, బుగ్గారం మండలానికి మంజూరయిన 369 కొత్త తెల్ల రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం 21 లక్షల రూపాయల విలువ గల 21 కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కార్డులు అందజేస్తామని, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల ద్వారామహిళల ఆర్థిక శక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. గత పదేళ్లుగా అర్హులైన పేదవారు రేషన్ కార్డుల కోసం నిరీక్షించారని, ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వారి కల సాకారమైందని, ఇకపై రేషన్ కార్డులు రానివారు మీసేవా కేంద్రాలు లేదా ప్రజాపాలన శిబిరాల్లో దరఖాస్తుచేయవచ్చని మంత్రి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డీఓ మధుసూదన్, పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులతో పేద ప్రజలకు ఆహార భద్రత

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్ జిల్లా, జూలై 31 : ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ రేషన్ కార్డుల వల్ల పేద ప్రజలందరికీ ఆహార భద్రత కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు,గురువారం తానూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ,,నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు మేలు కలుగుతుందని తెలిపారు, తానూర్ మండలానికి గాను 1853 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 2575 రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగిందన్నారు,అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు,ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డుల కొరకు గానీ, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు,రేషన్ కార్డులు పొందిన వారు క్రమం తప్పకుండా తమ కోటా బియ్యాన్ని పొందాలన్నారు, ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ సంతోషకరమైన విషయం అని అన్నారు,పేదలకు ప్రతి నెలా బియ్యం అందిస్తున్నందుకు గానూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు,నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు ఇబ్బందులు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్,ఇతర అధికారులు,రేషన్ కార్డుల లబ్ధిదారులు,మండల ప్రజా ప్రతినిధులు,అధికారులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాలతో అధునాతన సాంకేతిక విద్య

## - మండల తహశీల్దార్ సతీష్ కుమార్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మందమర్రి, జూలై 31 : ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాలు అడ్వాన్సుడ్ టెక్నాలజీ హబ్ లుగా మారి అత్యాధునిక మౌలిక వసతులతో అధునాతన సాంకేతిక విద్య అందించడం జరుగుతుందని మండల తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో పట్టణ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ) కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ తో కలిసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) వాల్ పోస్టర్లను, బ్యాడ్జీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలతో నైపుణ్యతతో కూడిన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచ స్థాయి ల్యాబ్ లు, టాటా టెక్నాలజీ సహకారం, ప్రముఖ ఇండస్ట్రీలో భగస్వామ్యంతో యువత భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో ఇండస్ట్రీ 4.0 మిషనరీ పై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించడం జరుగుతుందన్నారు. యువత భవిష్యత్తు కోసం 5 వేలకోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా 111 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు మంత్రి వివేక్ కు సన్మానం

## - తరలి రావాలని పిలుపునిచ్చిన మాల, టీమ్ నాయకులు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, జూలై 31 : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్స్‌లో ఆగస్టు 2 శనివారం జరుగనున్న మంత్రి వివేక్ వెంకటస్వామి ఆత్మీయ సన్మానానికి పార్టీలకు అతీతంగా మాలలంతా తరలిరావాలని మాల సంఘం కార్పొరేషన్ అధ్యక్షులు సోగాల వెంకటి పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐఎన్టీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి రాచకొండ కోటేశ్వర్లుతో కలిసి సోగాల వెంకటి మాట్లాడుతూ పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్స్ లో ఆగస్టు 2న సాయంత్రం 4 గంటలకు మాల సంఘం, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ, భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి ఆత్మీయ సన్మానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆత్మీయ సన్మానంలో మాల సంఘం నాయకులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో టీమ్ జిల్లా అధ్యక్షులు బద్దం డానియల్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు భూమల్ల చందర్, మాల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ కుమార్, నాయకులు కత్తెరమల్ల రమేష్, దాసరి రామస్వామి, కోల కనకయ్య, పిట్టల వెంకటి, గడ్డం నారాయణ, నర్సింగ్ దొర, నంది నరేష్, మర్రి ఐలయ్య, ఎరుకల లక్ష్మయ్య, లింగయ్య, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐదు లక్షల్లోనే ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలి

## - మేస్త్రీలకు అధికంగా చెల్లించకండి... అవసరమైన మేర స్టీలు వాడుకోవాలి

## - హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వి.పి.గౌతమ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, జూలై 31 : 5 లక్షల్లోనే ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల లోని పలు మండలాలైన తుర్కపల్లి మండలంలోని వాసలమర్రి, బీబీనగర్ మండలం కొండమడుగు, బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి, మేడిపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో ముఖాముఖీ గా మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. సొంత ఇంటిని కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని నిర్మాణపు పనులను వేగవంతం పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ హౌసింగ్ డిపార్ట్ మెంట్ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి గౌతం సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం అమలు తీరును పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇళ్లను పరిశీలిస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన 5 లక్షల రూపాయలతోనే,అన్ని వసతులతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవచ్చని వివరిస్తూ, స్థానికంగా మేస్త్రీలకు చెల్లిస్తున్న ఛార్జీలను అడిగి తెలుసుకున్నారు. మేస్త్రీలకు చెల్లింపులు అధికంగా ఉన్నాయని వాటిని తగ్గించుకోవాలని తెలిపారు. లబ్దిదారులకు సూచిస్తూ, ఒకటి రెండు చోట్ల నిర్మాణపు పనుల్లో 16 ఎంఎం స్టీల్ వాడకాన్ని గమనించి 12 ఎంఎం స్టీల్ ను వాడితే సరిపోతుందని మేనేజింగ్ డైరక్టర్ తెలిపారు. అలాగే పునాదుల వరకే పిల్లర్లను (షార్ట్ పిల్లర్ విధానం) నిర్మించినా ఇళ్లు ధృడంగా ఉంటాయని, వాటిపై భవిష్యత్తులో మరో అంతస్తు వేసినా తట్టుకునే సామర్థ్యం ఉంటుందని లబ్దిదారులకు తెలియచేస్తూ, నిర్మాణపు పనులను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. అలాగే ఇసుక ,సిమెంట్ తదితర వాటి లభ్యతపై కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. యాదగిరి గుట్టప్రాంతంలో నిర్మాణంలో ఉన్నమోడల్ హౌజ్ ను సందర్శించి,దానిని పనులను త్వరగా పూర్తి చేసి, హౌసింగ్ కార్యాలయంగా వినియోగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి,హౌసింగ్ కార్పొరేషన్ ఈడి.విజయసింగ్, ఎంపిడివో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి

## - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల ప్రతినిధి, జూలై 31 : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముళ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు. గురువారం రోజున జగిత్యాల రూరల్ మండల కల్లెడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఓ.పి సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, కల్లెడ పిహెచ్ సెంటర్ డాక్టర్ సౌజన్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది ఎండి. ఇస్మాయిల్ స్ఫూర్తితో న్యాయవాదుల సమస్యల పరిష్కారంకై పోరాడుదాం

## - ఐలు జిల్లా అధ్యక్షులు, జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, జూలై 31 : ప్రముఖ న్యాయవాది, ఐలు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి. ఇస్మాయిల్ స్ఫూర్తితో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకై ఐక్యంగా పోరాడుదామని ఐలు జిల్లా అధ్యక్షులు, జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాలులో ఎండి. ఇస్మాయిల్ 2వ వర్ధంతి సందర్భంగా న్యాయవాదులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఎండి ఇస్మాయిల్ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని, పేదలకు, ప్రజలకు చట్టపరంగా వస్తున్న సమస్యల విషయంలో వృత్తిపరంగా వారికి అండగా ఉంటూ పరిష్కారంలో ముందు బాగాన ఉన్నారని తెలిపారు. నేటికీ న్యాయవాదులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఇప్పటికైనా 2019 ఎన్రోల్మెంట్ అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, కార్పస్ ఫండ్ ను రూ.500 కోట్లకు పెచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ వారు చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి గౌడ్, సీనియర్ న్యాయవాదులు వి. దామోదర్ రెడ్డి, నాగారం అంజయ్య, ఎం.ఏ రహీం, జి. బాబురావు పాల్గొని మాట్లాడగా పి. లింగారెడ్డి, కేశవరెడ్డి, నరసింహ యాదవ్, విద్యాసాగర్, గోద వెంకటేశ్వర్లు, ఎండి. నేహాల్, రేణుక, యం. చంద్రశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

## - కనీస వేతనం 26వేలు ఇవ్వాలి - పని గంటల పెంపును రద్దు చేయాలి

## - ధర్నాలో టీయూసీఐ నాయకుల డిమాండ్




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, జూలై 31 : అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార సాధనకై గోదావరిఖని సహాయకార్మిక శాఖ అధికారి కార్యాలయము ముందు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) నాయకులు గురువారం ధర్నా నిర్వహించారు. సహాయ కార్మిక శాఖ అధికారికి వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా టీయూసీఐ పెద్దపల్లి జిల్లా గౌరవాధ్యక్షులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, అధ్యక్షుడు తోకల రమేష్, కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ మాట్లాడుతూ కనీస వేతనాల జీవోలను సవరిస్తామని, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కారిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి మొండి చేయి చూపించిందని ఆరోపించారు. 18 నెలల తర్వాత కార్మిక శాఖ మంత్రిని నియమించిందని, దీనిని బట్టి కార్మిక సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చని విమర్శించారు. షెడ్యూల్ ప్రకారం జీవోలను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించి, విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని, అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 10 సంవత్సరాల కాలంలో పెరిగిన ధరలు, ఇతర సమస్యలను పరిగణలోకి తీసుకోకుండా మొక్కుబడిగా ప్రభుత్వ జీవోలను విడుదల చేసిందన్నారు. అవుట్ సోర్స్ ఉద్యోగులను ఏజెన్సీల దోపిడికి గురిచేసిందని విమర్శించారు. గతం కంటే గ్రామపంచాయతీ, హాస్పిటల్, కేజీబీవీ తదితర రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు నాలుగైదు నెలలుగా జీతాలు చెల్లించకుండా గోసపెడుతున్నారని ఆరోపించారు.

# భువనగిరి ప్రాంతాన్ని సుందర నగరంగా అభివృద్ధి చేస్తా

## - డబుల్ బెడ్రూం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డును అధికారులతో పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, జూలై 31 : యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి ప్రాంతాన్ని సుందర నగరంగా అభివృద్ధి చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఎర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్రూం ఇండ్ల మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. రెండు నెలల్లో రెండు పడక గదులను ప్రారంభిస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా మంత్రుల సహకారం తోనే ముందుకు సాగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి హరిష్ రావు గురుకుల హాస్టల్ పై చిత్తశుద్ధి ఉంటే అప్పుడు ఎందుకు అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గురుకులాలకు మంచిరోజులు వచ్చాయని అలంపూర్ లో కొందరు పాదయాత్ర చేస్తున్నారని ఒకటి రెండు చుపించి రాష్ట్రం మొత్తం ఒకేలా ఉందని అనాడం సరికాదని అన్నారు. బీసీ డిగ్రీ కళాశాల త్వరలో భువనగిరికి రానుందని తెలిపారు. భువనగిరి లో నూతనంగా సంక్షేమ హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు 2 కోట్ల రూపాయలు ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

# చేతి వృత్తిదారుల సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

## - చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, జూలై 31 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనే వెనుకబడిన చేతి వృత్తి దారుల సంక్షేమానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించకపోవడం వారికి ఉపాది అవకాశాలు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని వృత్తిదారుల భవన్ లో వృత్తిదారుల సమన్వయ కమిటీ సమావేశం దయ్యాల నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొని జయరాములు మాట్లాడుతూ తెలంగాణ సాధన పోరాటంలో వెనుకబడిన చేతి వృత్తి దారులంతా పెద్ద సంఖ్యలో ఉద్యమంలో పాల్గొని తెలంగాణ వస్తే తమ బతుకులు బాగుపడతాయని ఎంతో ఆశతో ఉన్నారని తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు గడిచిన వారి బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని గత పాలన చేసిన ప్రభుత్వమైన యిప్పుడు పాలన చేస్తున్న ప్రభుత్వాలు అయినా వృత్తిదారులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని వారి సంక్షేమాన్ని కానీ వారి ఉపాధి అవకాశాలు గాని వారి జీవితాలు మారాలనే ప్రయత్నాలు గానీ చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వృత్తిదారులంతా తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఐక్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆందోళన ఉదృతం చేయాల్సిన అవసరం ఉన్నదని దాని ద్వారానే వారి హక్కుల సాధించుకోవచ్చని తెలిపారు.

# ఆగస్టు 1న 3500 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రాక

**- ప్రతి రైతు ఈ పంట మరియు పంటల బీమా నమోదు చేసుకోవాలి**

**- జిల్లావ్యాప్తంగా ఆయకట్టు అభివృద్ధికి ఆర్ఆర్ఆర్ (రిపేర్, రేనోవేషన్ అండ్ రెస్టొరేషన్) క్రింద రూ.138 కోట్లతో ప్రతిపాదించిన 91 పనుల ప్రణాళిక - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల, జులై 31 :ఆగస్టు 1న జిల్లాకు 3500 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని తన చాంబర్లో వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాకు ఆగస్టు 1న వచ్చే యూరియాను అవసరమైన ప్రాంతాలలో రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఇవేకాక ఇప్పటికే జిల్లాలో అదనంగా మరొక 1100 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత ఉందన్నారు. యూరియాను అవసరమైన మేరకే రైతులు వినియోగించాలని ఈ విషయాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదే సూచించారు. అదేవిధంగా జిల్లాలో చేపట్టిన ఈ పంటను నమోదు ను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి రైతు ఈ పంట నమోదు తో పాటు పంటల బీమా కూడా చేసుకోవాలని చెప్పారు.

**భూగర్భ జలాలు అడుగంటిన... ప్యాపిలి, డోన్, కొలిమిగుండ్లలో నీటి సంరక్షణ చర్యలు విస్తృతం చేయాలి**

గత జూన్ మాసంలో ఏర్పడిన వర్షాభావం వల్ల ఫ్యాపిలీ, డోన్ మరియు కొలిమిగుండ్ల మూడు మండలాలలో భూగర్భ జలాలు చాలా లోతుకు వెళ్లాయన్నారు. ఇందులో ఫ్యాపిలీలో 24.23 మీటర్లు, డోన్ లో 23.46 మీటర్లు, కొలిమిగుండ్లలో 26.67 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు అడుగంటినట్లు చెప్పారు. సదరు మూడు మండలాలలో నీటి నిర్వహణ పద్ధతిని అభివృద్ధి చేయాలన్నారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన నీటి సంరక్షణ చర్యలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. నీటి సంరక్షణ విషయమై ప్రజలలో కూడా అవగాహన పెంచాలన్నారు. జిల్లాలో భూగర్భ జలాల లభ్యతను దృష్టిలో ఉంచుకొని 16 మండలాలలో మైక్రో వాటర్ షెడ్ల ప్రోగ్రాంల కొరకు 18 ప్రాజెక్టుల ద్వారా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపడానికి పక్కాగా నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఫాం పాండ్లు, డగౌట్ పాండ్లు, పెద్ద, చిన్న పర్కులేషన్ ట్యాంకులు, రాక్ ఫీల్ ట్యాంక్స్, ట్రెంచ్ లు తదితర వాటర్ షెడ్ ప్రోగ్రాంలను చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. నీటి సంరక్షణ చర్యలలో అనుకున్న మేర ఫలితాలు సాధించడానికి సాంకేతికంగా కూడా పరిశీలన చేసి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జల వనరుల శాఖ, డ్వామా వాటర్ షెడ్ టీం, గ్రౌండ్ వాటర్, నాబార్డ్ శాఖల అధికారులు



సమన్వయంగా చర్చించి తగిన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. జిల్లావ్యాప్తంగా ఆయకట్టు అభివృద్ధికి ఆర్ఆర్ఆర్ (రిపేర్, రేనోవేషన్ అండ్ రెస్టొరేషన్)) క్రింద రూ.138 కోట్లతో ప్రతిపాదించిన 91 పనుల ప్రణాళిక జిల్లాలోని ఆయకట్టును అభివృద్ధి చేయడానికి కోట్లతో 91 పనులను ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఇందులో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం ఖర్చును భరిస్తాయన్నారు. ఇవే కాక రెండవ దశలో మరొక 19 పనులను రూ.16 కోట్లతో ప్రతిపాదించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. సదరు ప్రతిపాదనలు సాంకేతికంగా పరిపాలనపరమైన ఆమోదం పొంది నిధులు మంజూరైన పిదప ప్రణాళిక బద్ధంగా పనులను చేపట్టాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, జల వనరుల శాఖ, డ్వామా, భూగర్భ జలాలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎకరాకు 20 లక్షలు... ఇంటికో ఉద్యోగం

**- కరేడు రైతుల కోసం మెరుగైన ప్యాకేజీ - అభివృద్ధిని ఆహ్వానిద్దామని పిలుపునిచ్చిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు, జులై 31 : కందుకూరు నియోజకవర్గంలో కొత్త పరిశ్ర మల రాకతో అభివృద్ధి వేగం పుంజుకోబోతుందని, ప్రజలం దరికీ మేలు చేసే అలాంటి అభివృద్ధిని అందరూ స్వాగతిం చాలి తప్ప అడ్డుపడవద్దని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కరేడు రైతులకు చిన్న ఇబ్బంది కూడా జరగకుండా చూసుకుంటానని స్పష్టం చేశారు. కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటు



అయితే 20 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి అని చెప్పారు. కంపెనీ కోసం మొదట్లో 8500 ఎకరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించినా, రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని కేవలం 4800 ఎకరాలు మాత్రమే తీసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించారని చెప్పారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ విలువపై ఎకరాకు రెండున్నర రెట్లు మాత్రమే అంటే ఎకరాకు 12.5 లక్షలు వాస్తవంగా లభిస్తుందని చెప్పారు. అయితే కరేడు రైతులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో నష్ట పరిహారం 20 లక్షలకు పెంచినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అందుకు ఇండోసోల్ కంపెనీ కూడా ఒప్పుకుందని, నష్టపరిహారం పెంచడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, తమ భూములు ఇచ్చేందుకు ఒప్పుకుంటున్నారని అన్నారు. భూమి ఇచ్చిన ప్రతి రైతు ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేలా కలెక్టర్ అంగీకరించారని తెలిపారు. రాబోయే రోజుల్లో కరేడు ప్రాంతంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయని అన్నారు. సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమం కోసం ప్రజల మధ్యకు వెళ్ళినప్పుడు వారి మోహాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం తల్లికి వందనం పథకాన్ని అమలు చేయగా, ఆ డబ్బులు అందుకున్న తల్లులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఆగస్టు 2వ తేదీన దర్శిలో పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అన్నదాత సుఖీభవ నిధులు కూడా విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

## సీఎం చేతికి కాళేశ్వరం నివేదిక

మొదటిపేజీ తరువాయి

గుప్పించాయి.ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే.. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అనంతరం ఈ వ్యవహారంపై ఉమ్మడి ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్‌తో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారు. 2024, మార్చిలో ఈ కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. దాదాపు 15 నెలల పాటు అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి ఇంజనీర్ ఇన్ చీఫ్ వరకు, పలువురు ఉన్నతాధికారులు, సిబ్బందిని సైతం ఈ కమిషన్ విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావులను సైతం ఈ కమిషన్ విచారించింది. గురువారం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. ఈ నివేదికను నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు. అనంతరం ఆయన.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు అందజేసిన విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సచివాలయంలో శుక్రవారం జరిగే కీలక సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ సైతం హాజరయ్యే అవకాశముందని తెలిస్తుంది. అనంతరం కోల్‌కతాకు పీసీ ఘోష్ బయలుదేరి వెళ్తారనే ప్రచారం సాగుతోంది.

## మూడు నెలల్లో నిర్ణయం తీసుకోండి

మొదటిపేజీ తరువాయి

ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారు.' అని తీర్పులో స్పష్టం చేసిన ధర్మాసనం. 'స్పీకర్ అలా వ్యవహరిస్తూనే రాజ్యాంగపరమైన రక్షణని పొందలేరు. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ నోటీసు జారీ చేయడం దురదృష్టకరం. 'ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డ్కెడ్' అన్న సూత్రం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు' అని సుప్రీంకోర్టు అభిప్రాయపడిరది.

## దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

మొదటిపేజీ తరువాయి

చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్లు పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంతన్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ట్రూత్ సోషల్'లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు. భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు'అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్టు స్పష్టం చేశారు. 'ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది'అంటూ ఆక్షేపించారు.

## కేసీఆర్ చేసిన తప్పులను మాపై రుద్దుతున్నారు

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. రైతులు పండించిన పంటకు పెట్టుబడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## స్పీకర్‌కు సుప్రీం సూచనలు మాత్రమే చేసింది

మొదటిపేజీ తరువాయి

దయాకర్ అన్నారు. దీనిపై ఎవరికి వారు వక్ర భాష్యాలు చెబుతున్నారని అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. సభాహక్కులు కాపాడేది కేవలం స్పీకర్ మాత్రమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింద న్నారు. తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందంటూ భారత రాష్ట్ర సమితి నాయకులు తెలివి తక్కువగా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. గతంలో వారు చేసిన ఫిరాయింపుల గురించి మాట్లాడాలని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ముందు సుప్రీంకోర్టు తీర్పును చదవాలి. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలను తమ పార్టీలో విలీనం చేసుకున్న చరిత్ర కేసీఆర్‌ది. అధికారంలో ఉన్న పదేళ్లు వారు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కింది వారే. సీఎల్పీ నేతగా ఒక దళిత నేత ఉంటే సహించలేక కేసీఆర్ కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేసుకున్నారు. కమ్యూనిస్టు పార్టీల అంతం చూడాలని కేసీఆర్ ప్రయత్నించారు. మేం ఆ పార్టీతో పొత్తు పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని బతికించాం అన్నారు. గతంలో అక్రమాలకు పాల్పడి సమర్థించుకోవడం బిఆర్ఎస్ నేతలకే దక్కిందని అన్నారు. ప్రతిపక్ష హోదా ఉన్నా అసెంబ్లీకి రాని కేసీఆర్‌పై మేం కోర్టుకు వెళ్లాలా? కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాంఅని అద్దంకి దయాకర్ అన్నారు. ఇలాంటి వారు చట్టాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.




## సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం

మొదటిపేజీ తరువాయి

దీర్ఘకాలిక క్రీడల అభివృద్ధి కొరకు ఉద్దేశించబడ్డాయి ఈ నూతన క్రీడా విధానాన్ని పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడారంగా నిష్ణాతులు వివిధ క్రీడా సమాఖ్యల ప్రతినిధులతో కలిసి విస్తృత స్థాయిలో ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పాల్గొన్నారుక్రీడా విధానం2025 తెలంగాణ క్రీడా రంగానికి ఒక నూతన వరవడిని సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడా రంగానికి క్రీడాకారులకు మంచి భవిష్యత్తును అంద జేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి, మట్టిలో మాణిక్యాల ను గుర్తించి వారిని ప్రపంచ ఛాంపియన్లుగా ఇది ఈ క్రీడా విధానం ఎంతో దోహదం చేస్తుందని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, నూతన క్రీడా విధానంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ బాధ్యతలు మరింత విస్తరించ బోతున్నాయని వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి, క్రీడాకారుల ను ప్రోత్సహించడానికి బహుముఖంగా తెలంగాణ స్పోర్ట్స్ తాటి సేవలు అందజేయడానికి ఈ విధానం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కృషి వల్ల తెలంగాణ క్రీడారంగ ముఖచిత్రమే మారిపోతుందని ఆయన వివరించారు. ఒక ఏడాదికాలంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో ఈ కృషిని మరింత రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా స్థానిక ప్రజాప్రతినిధులు

## భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

మొదటిపేజీ తరువాయి

అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించి నందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించ డం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

మొదటిపేజీ తరువాయి

వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటన సరికాదన్నారు. గురువారం పార్లమెంటు వెలుపల విలేకరు లతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత వాణిజ్యా నికి అమెరికా అతి పెద్ద మార్కెట్. మన ఎగుమతులే 87-90 బిలియన్ డాలర్ల వరకు ఉంటాయి. రష్యా నుంచి దిగుమతులు చేస్తున్నందుకు సుంకాలు, జరిమానా విధిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నా రు. వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసం ఇది హెచ్చరిక కావొచ్చు. టారీఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులు తగ్గితే అది మనకు నష్టం కలుగుతుంది. ఇది మన జీడీపీపై కూడా ప్రభావం చూపించొచ్చు. అమెరికా డిమాండ్లు పూర్తిగా అర్థం లేనివిగా ఉ న్నాయి. వాటిని ప్రతిఘటించే హక్కు భారత్‌కు ఉంది. వారిని సంతోషపెట్టడానికి మన జీవనోపాధిని పణంగా పెట్టలేం. మన అవసరాలను కూడా అగ్రరాజ్యం అర్థం చేసుకోవాలి' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ టారిఫ్‌ల విషయంలో మన దేశ విధానంపై నమ్మకం ఉం దని థరూర్ పేర్కొన్నారు. తర్వాత ఎం జరుగుతుందనేది కొనసాగు తున్న చర్చలపై ఆధారపడి ఉంటుందన్నారు. అమెరికా ఒత్తిడికి లొంగి పోకుండా.. న్యూఢిల్లీ జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రష్యాతో వాణిజ్యం కొనసాగి స్తుందనే కారణం చూపుతూ.. భారత దిగుమతులపై ట్రంప్ 25శాతం సుంకాలతో పాటు పెనాల్టీలు విధించారు. ఆగస్టు 1 నుంచి ఇది అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూఢిల్లీ ఒకటని ఈ సందర్భంగా మళ్లీ ఆరోపిం చారు. ఈ క్రమంలోనే రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు సంబంధం లేదని ఆయన మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసు కుంటున్నాయని వ్యాఖ్యానించారు.

## మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?

మొదటిపేజీ తరువాయి

మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయిం పుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు.

## ఎమ్మెల్యేల అనర్హ పిటిషన్‌పై తీర్పు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై రామచందర్ రావు స్పందిస్తూ.. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తోందో? జనాల్ని మోసం చేసే పాదయాత్ర చేస్తుందో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే కాంగ్రెస్‌కు పాద యాత్ర చేసే నైతిక హక్కు ఉంటుందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు.

## సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో... విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంజ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాల్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్నికైన ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.



## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, జూలై 31 : విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఏఎస్ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ పాషాలను ఎస్పీ అశోక్ కుమార్ గురు వారం శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్పి అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల కు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగీ జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివం తంగా నిలుస్తాయని చెప్పారు.సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని, పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన ఏఎస్ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ పాషాలను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనం గా వీడ్కోలు పలికారు.



## పదవీ విరమణ పొందిన గంగాధర్‌కు సన్మానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్,జూలై 31 : జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని వ్యవసాయ శాఖలో గత 32 సంవత్సరాలుగా కార్యాలయ సహాయకుడిగా సమర్థవంతంగా సేవలందించిన గంగాధర్ నేడు (గురువారం) పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొని ఆయన సేవలను ప్రశంసించారు.

## చెత్త బయట వేసిన వ్యాపారులకు జరిమానా..!

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కోల్‌సిటి (గోదావరి ఖని), జూలై 31 : ఆరు బయట చెత్త పడవేసిన దుకాణదారులకు జరిమానా విధించారు రామగుండం నగర పాలక సంస్థ అధికారులు. గురువారం ఫైవ్ ఇంక్ లైన్ చౌరస్తా వద్ద మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఊడ్చి వెళ్ళిన తరువాత చెత్త బయట పడవేయడం గుర్తించి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు ఆరుగురు షాపు యజమానులకు ఒక్కొక్కరికీ రూ 500 రూపాయల చొప్పున జరిమానా విధించామని సానిటరీ ఇన్స్ పెక్టర్ నాగ భూషణం తెలిపారు. చెత్త ను బయట పడవేయకుండా తడి చెత్త పొడి చెత్త గా వేరు చేసి వేర్వేరు డబ్బాలలో వేసి మున్సిపల్ వాహనాలకు అందించి సహకరించాలని ఆయన కోరారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం పవర్ హౌజ్ కాలనీలో పిచ్చి చెట్లు, పొదలు తొలగించారు. రఘుపతి రావు నగర్‌లో వాల్ పెయింటింగ్స్ వేశారు. గాంధీనగర్‌లో శిథిలా వస్థలో ఉన్న కట్టడాలను రామగుండం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో తొలగించారు . మరికొన్నిటికీ ఖాళీ చేయాలని హెచ్చరిక నోటీసులు అంటించారు . రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇళ్లను గుర్తించి కొలతలు నమోదు చేసుకున్నారు. వేర్వేరుగా నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో టి పి ఓ నవీన్, సానిటరీ ఇన్స్ పె క్టర్ కిరణ్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ శంకర్ రావు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, జవాన్లు సుగుణాకర్, యూసఫ్, ఆడెపు శ్రీనివాస్, మెప్మా సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



## అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

### - కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కాగజ్‌నగర్, జూలై 31 :కాగజ్ నగర్ మండలములోని అంద వెల్లి గ్రామ సమీపములో గల పెద్ద వాగు నుండి గురువారం ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా పట్టుకొని పోలీస్‌స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేవలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మాత్రమే ఇసుకను ఉచి తముగా అందించడం జరుగుతుందని తెలిపారు

## వరద కాలువ సమస్య పరిష్కరించాలని ఆమరణ నిరాహార దీక్ష

### - మాజీ వార్డు సభ్యులు తుడి రవిచంద్రారెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జమ్మికుంట, జూలై 31 : జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వరద ముంపుకు గురి కాకుండా నిర్మాణ పనులను చేపట్టాలని వార్డు మాజీ కౌన్సిలర్ తుడి రవిచందర్ రెడ్డి గురువారం సాయిబాబా ఆలయం ఎదురుగా ఆమరణ నిరాహారదీక్షకూర్చున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మద్దతు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ అధికారులు వరద కాలువను అనేకవంకలు తిప్పుతూ ఇష్ట రీతిన నిర్మించారని ఎలాంటి ప్లానింగ్ లేకుండా చేయడం వల్ల ఇప్పటికే హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద ముంపునకు గురై ఆస్తి నష్టం తో పాటు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఉప ఎన్నికల సమయంలో మంత్రులు ఎమ్మెల్యేలు వచ్చి పరిష్కరిస్తామని చెప్పిన హామీ హామీగానే మిగిలిందని ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 1000 కోట్ల నిధులతో జమ్మికుంట పట్టణ అభివృద్ధి తో పాటు ముఖ్యంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ వరద ముంపు కాకుండా చూస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎలాంటి పనులు పురోగతి లేదన్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి నాయకులు వరద కాలువ సమస్య పరిష్కరించాలని చేస్తున్న ఆమరణ దీక్షకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్



మద్దతు తెలిపి సమస్య పరిష్కారం కాకపోతే బిజెపి ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ హామీ దీక్ష విరమణ హౌసింగ్ బోర్డు వరద కాలువ సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే కోటి పైచిలుకు నిధుల కోసం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందని అవి రాగానే పనులు ప్రారంభిస్తామని అలాగే అక్రమ కట్టడాలను గుర్తించి 15 రోజుల్లో నోటీసులు అందజేస్తామని హామీ ఇవ్వగా కాలనీవాసులు రవిచంద్ర రెడ్డి దీక్షను విరమించేందుకు అంగీకరించారు మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరంపజేశారుఈ కార్యక్రమంలో కాలనీవాసులు వెంకట్ రెడ్డి నసీరుద్దీన్ మల్లారెడ్డి సారంగపాణి కొమరారెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

లక్షెటిపేట, జూలై 31 : లక్షెటిపేట మండల కేంద్రంలోని వెంకట్రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల నిలువలను, ఫార్మసి, ల్యాబ్, ఓపి రూములను, వార్డులను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుప్రవేజర్లు సరైన రీతిలో పనిచేయడం లేదని ఆ గ్రామ ప్రజలు వ్యక్తం చేశారు కాబట్టి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఉపకేంద్రలలో ఉంటు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని సుపర్ వైజర్లు పరిధిలోని గర్భవతులకు సంబంధించిన ఈటీడీ వివరములను దగ్గర ఉంచుకోవాలని వైద్యాధికారి రూములో టేబుల్ పైన ఉంచాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి వివరములను రాపిడ్ ఫీవర్ సర్వే ప్రోగ్రాం యొక్క యాక్షన్ ప్లాన్ ను తయారు చేసుకోవాలని ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను పెట్టడానికి యాక్షన్ ప్లాన్ చేయాలని ఆదేశించారు. సుప్రవైజర్లందరూ తమ పరిధిలోని ఆరోగ్య ఆశా కార్యకర్తలతో సమానం చేసుకుంటూ రోజువారీగా వివరములను సేకరించాలని లేనియెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెండు రోజుల లోపల అన్ని వివరములతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంచాలని సుపర్ వైజర్లను ఆదేశించారు. సుపర్ వైజర్లు తమ పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాలను సందర్శించి గ్రామాలలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలు తిరుగుతున్న వివరములను తెలియజేయాలని అలాగే వారికీ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.



గ్రామపంచాయతీ, మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఉపకేంద్రలాలో కూడా సమయపాలన పాటిస్తూ రోగులకు వైద్య సేవల ద్వారా పరీక్షలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్యాధికారికి పలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తెలంగాణ డయాగ్నొస్టిక్స్ కు రోజువారిగా రక్త నమూనాలు పంపించాలని మరియు సూపర్వైజర్ల ఎఫ్టిఏ కార్యక్రమాన్ని తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం 9గంటలకు ఉపకేంద్ర సిబ్బందితో గూగుల్ మీట్ తీసుకోవాలని దీని ద్వారా ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలలో జరుగుచున్న వైద్య సేవలు తెలుసుకొవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్,వైద్యాధికారి శోభారాణి, మార్త సూపర్వైజర్ల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్పు చేసుకోవాలని పనిపై దృష్టి పెట్టాలని అన్ని వివరములను వైద్యాధికారికి తెలియజేయాలని చెప్పిన విధంగా వివరములను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుక్క వెంకటేశ్వర్, వైద్యులు సతీష్, వైద్య సిబ్బంది, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.





## ఆటో కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు

### - మేకల శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఆటో కార్మిక సేవా సమితి

### - సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, వికలాంగులకు ఉచిత ప్రయాణం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)


మందమర్రి, జూలై 31 : పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 3వ జోన్ కు చెందిన మేకల శ్రీనివాస్ కుటుంబానికి ఆటో కార్మిక సేవా సమితి అండగా నిలిచింది.

గురువారం శ్రీనివాస్ స్వగృహంలో సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, బ్లాంకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ మాట్లాడుతూ, పట్టణానికి చెందిన మేకల శ్రీనివాస్ గత కొన్ని రోజుల కిందట కాలు ఇన్ఫెక్షన్ రావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యులు కాలును తీసివేశారన్నారు. గతంలో కరోనా సమయంలో అతని భార్య కరోనా తో మృతి చెందిందని, శ్రీనివాస్ కాలు తొలగించడంతో వారి కుటుంబం జీవనోపాధి కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఒక బాబు కలడని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు ఆటో కార్మిక సేవా సమితి వెన్నంటి ఉంటూ, వారికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. పట్టణంలో సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు వికలాంగులకు కేటాయించిన రెండు ఆటోలలో ఉచిత ప్రయాణాన్ని కల్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ ఆవిష్కరించారు. సేవా సమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్, కోశాధికారి గోశిక ప్రభాకర్ లకు చెందిన రెండు ఆటలలో గర్భిణీ స్త్రీలు, వికలాంగులు ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వైస్ చైర్మన్ సూరం శ్రీనివాస్, కోశాధికారులు గోశిక ప్రభాకర్, బొల్లు రవి, అడ్వైజర్ చొప్పరి లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు సముద్రాల శ్రీనివాస్, బత్తిని రాజేష్, ఎండి ఇన్నుస్, ఆకుల శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పిట్టల రవి, భూపాల్, చంద్రయ్య, ఎనగందుల శ్రీనివాస్, సేవాసమితి దాతలు సకినాల శంకర్, గొల్లపల్లి శ్రీనివాస్, నేరేటి శ్రీశైలం, బబ్బెర రవి, రత్నం వెంకటస్వామి లు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ సేవలు మరువలేనివి - గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, జూలై 31 : కాగజ్‌నగర్ ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన శ్రీనివాస్ సేవలు మరువలేనివని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి అన్నారు. గురువారం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలఆవరణలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. పీఎంఆర్ సిఏసీఎంఓ, పూర్క్ ఉద్ధవ్, టీఎస్‌టిడబ్ల్యూటియు జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ కావాల్సిందేనని, వారి శేష జీవితము ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆయురారోగ్యాలు కలిగి ఉండి, కుటుంబ సభ్యులతో సుఖంగా ఉండాలని కాలంతో పాటు ముందుకు సాగాలని, వారు అనుకున్న లక్ష్యానికి చేరువ కావాలని, సామాజిక బాధ్యతను నిర్వహిస్తూ అందరి ఆదరాభిమానాలు పొందుతూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఏటీడిఓ చిరంజీవి, కాగజ్‌నగర్ ఏటీడి ఓ.శ్రీనివాస్, జిసిడిఓ శకుంతుల, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో



పాధ్యాయులు కూడ్మేత జంగు, కోడెం రవీందర్, పిజిహెచ్ ఎంలు డి.లక్ష్మి ప్రస్సన్న, మాడుగుల నారాయణ మూర్తి, సంఘం నాయకులు రాజేంద్ర ప్రసాద్, ఖమర్ హుసేన్,మల్లారెడ్డి, దివిటి, సుధాకర్, రాధాకృష్ణ, శంకర్ లింగం అలె రాజయ్య, ఐ సుధాకర్ భూమన్న, రాష్ట్ర కార్యదర్శులు,షెడమకే, వెంకటేష్, బండ మీనారెడ్డి, కోర్వేత మనోహర్, పెందూర్ భీంరావ్, పోచాని టీఎస్ టిడబ్ల్యూటియు జిల్లా కోశాధికారి కూడ్మేత ఆనంతి, నాయకులు మడావి పోచాని, భిక్షమయ్య, రవీందర్, నరేష్, ఎర్మ్రీ రాజేశ్వర్, కొట్నాక్ వెంకట్రావ్, దౌలత్ రావ్, చాహకటి దశ్రు తదితరులు పాల్గొన్నారు.




## రిటైర్ మెంట్ కేవలం వారి వృత్తికే మనలోని పనికి కాదు

### - ములుగు ఎస్పీ డాక్టర్ శబరిష్

### - ఆర్ఎస్ఐ సంపత్ రావుకు ఘనంగా వీడ్కోలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ములుగు, జూలై 31 : పదవీ విరమణ పొందిన సంపత్ రావుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ డిపార్ట్మెంట్లో ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తూ సర్వీస్ పూర్తి చేసుకుని గురువారం పదవీ విరమణ చేసిన ఆర్ఎస్ఐ సంపత్ రావుకు జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ములుగు జిల్లా ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి మాట్లాడుతూ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ సంపత్ రావు పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సేవలందించి సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని శుభాకాంక్షలు తెలియజేశారు. సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని అన్నారు "పోలీసు రిటైర్ మెంట్ కేవలం వారి వృత్తికే, కాని వారి వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి ఇన్స్పెక్టర్ శంకర్, ఆర్ఐలు స్వామి, తిరుపతి, వెంకటనారాయణ, పదవి విరమణ పొందిన సంపత్ రావు కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.





## పదవి విరమణ పొందిన రోజు ప్రయోజనాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటాం

### - అదనపు కలెక్టర్, కమీషనర్ అరుణ శ్రీ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్‌సిటి (గోదావరిఖని), జూలై 31 :పదవీ విరమణ ప్రయోజనాలను ఉద్యోగి ఆఖరి పని దినం రోజే అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ తెలిపారు. పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా పని చేసి పదవీ విరమణ పొందిన ఆవునూరి మల్లయ్య, రేణి కుంట్ల పోచయ్య, కుమ్మరి రాయ పోషమ్మలకు గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శాలువా కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పదవీ విరమణ తరువాత ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఇఎల్ ప్రయోజనం ప్రొసీడింగ్స్ ఈ రోజే వారికి అందిస్తున్నట్లు తెలిపారు. ఇక ముందు పదవీ విరమణ పొందే వారికి అదే రోజు గ్రాట్యుటీతో పాటు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కూడా అందజేస్తామని అన్నారు. సుదీర్ఘ కాలం నిర్వహించిన విధు లకు ఒక్క సారిగా దూరం కావడం బాధగా ఉన్నప్పటికీ సర్దుకొని ఇతర వ్యాపకాల్లో నిమగ్నం కావాలని అన్నారు. ఇంతకాలం కుటుంబం కోసం శ్రమించిన వారిని కుటుంబ సభ్యులు గౌరవంగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, ఎసిపి శ్రీహరి, డిఇ జమీల్, ఎఇ మీర్, ఆర్ఓ, ఆంజనేయులు, అకౌంట్స్ ఆఫీసర్ రాజు, సూపరిం టెండెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ఐ శంకర్ రావు సానిటరీ ఇన్స్ పెక్టర్ నాగ భూషణం, అకౌంటెంట్‌లు రాజ్ కుమార్, రవి తేజ , మునిసిపల్ సిబ్బంది శ్రీ పాల్, సాగర్, శంకర్ స్వామి, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు కార్యక్రమం అనంతరం పదవీ విరమణ పొందిన ముగ్గురినీ కార్యాలయానికి చెందిన వేర్వేరు కార్లలో సగౌరవంగా ఇంటికి సాగనంపుతూ కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.



## బదిలిపై వెళ్తున్న ఎపీయంకి సన్మానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్,జూలై 31 : మండల కేంద్రమైన తానూర్‌లోని ఐకేపీ కార్యాలయంలో ఎపీయంగా విధులు నిర్వహించి లక్ష్మణచందా మండలానికి బదిలి పై వెళ్తున్న ఎపీయం నారాయణ రెడ్డికి గురు వారం మండల కేంద్రమైన తానూర్ లోని ఐకేపీ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులు,ఆయా గ్రామాల వీవోఏలు,సిబ్బంది ఎపీయం ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వీవోఏలు మాట్లాడుతూ, ఎపీయం నారాయణ రెడ్డి సెవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు పి.మంగళ, కార్యదర్శి పద్మా, కోశాధికారి సరోజా, సీసీలు భోజన్న, సాయినాథ్,సవిత,అకౌంటేడ్ దత్తత్రి,అప్రెటర్ శ్రీనివాస్, వీవోఏల అధ్యక్షుడు మోహన్, ఉపధ్యాక్షుడు ముత్యం,అన్ని గ్రామ సంఘాల వీవోఎలు, అధ్యక్షులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు..

# ఆరోగ్యం

## షుగర్ ఉన్న వారికి ఈ పువ్వు సంజీవని లాంటిది.. ఒక్కటి తింటే, చిటికెలో షుగర్ మటుమాయం!



ఇప్పుడు మెజారిటీ ప్రజలను ఇబ్బంది పెడుతున్న, చాలా మందికి నిద్రలేకుండా చేస్తున్న ఆరోగ్య సమస్య ఏదైనా ఉందంటే అది మధుమేహం. ఈ సమస్య కారణంగా చాలా మంది తమకు నచ్చినట్టుగా జీవించలేకపోతున్నారు. కోరుకున్న ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు. చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా చాలా ఎక్కువగా అల్లాడిపోతున్నారు. అలాగే ఎన్నో సమస్యలను అనుభవిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ సమస్య ఉన్న వ్యక్తులు మధుమేహాన్ని సులభంగా తగ్గించుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవన శైలి, వ్యాయామం, మంచి ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి బారి నుంచి మనం బయటపడొచ్చు. అయితే ఎవరైతే మధుమేహంతో బాధపడుతున్నారో వారికి అరటిపువ్వు దివ్య ఔషధంలా పని చేస్తుంది. ఈ పువ్వు తింటే మధుమేహం నుంచి తప్పించుకోవడంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అసలు మధుమేహం ఉన్న వ్యక్తులకు ఈ అరటిపువ్వు ఏ విధంగా పని చేస్తుంది? దీనిని తినడం వలన ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

మధుమేహం రోగులకు అరటిపువ్వు ఎలా పని చేస్తుందంటే.. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణ వివిధ పరిశోధనల ప్రకారం, అరటి పువ్వులు రక్తంలో గ్లూకోజ్ స్థాయిని స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా 2011లో జరిగిన ఓ అధ్యయనంలో మధుమేహంతో బాధపడుతున్న ఎలుకలపై అరటి పువ్వుల ప్రభావాన్ని పరిశీలించారు. ఫలితంగా, ఈ ఎలుకల రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా తగ్గినట్టు కనుగొన్నారు. ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది అరటిపువ్వులో ఉండే సూన్యత కలిగిన ఫైబర్, కొన్ని జవసక్రియాత్మక పదార్థాలు శరీరంలోని ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. తద్వారా రక్తంలో షుగర్ పెరగకుండా ఉంటుందని పేర్కొంటున్నారు.

మానసిక ఒత్తిడి తగ్గింపు అరటి పువ్వుల్లో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. మెగ్నీషియం సాధారణంగా మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ నేపథ్యంలోనే అరటిపువ్వు తీసుకోవడం వలన అందులోని మెగ్నీషియం మానసిక ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మానసిక ప్రశాంతతను పెంచుతుంది. తద్వారా రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉంటుంది.

---

## ఘుమఘుమలాడే కాశ్మీరీ చికెన్ మసాలా..



తెలుగు వంటలు

చికెన్ వంటకాలంటే ఎవరికి ఇష్టముండదు చెప్పండి. ఇవి అద్భుతమైన రుచితో ఉంటాయి. చిన్న పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఇష్టపడి తినే ఈ వంటకాలు రకరకాల ప్రదేశాల్లో రకరకాలుగా వండుకుంటుంటారు. అందులో ఒకటే కాశ్మీరీ చికెన్ మసాలా. అబ్బా ఇది నెక్స్ట్ లెవెల్ రుచిగా ఉంటుంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇందులోని మసాలాలు ఈ కూరను మరింత రుచికరంగా.. అద్భుతంగా మారుస్తాయి. ఒక్క ముద్ద తింటే చాలు.. కడుపు ఫుల్లుగా ఉన్నా, ప్లేట్ కంచం మొత్తం నాకేస్తారు. కానీ దీనిని తినాలంటే రెస్టారెంట్‌కు వెళ్లలేని వారు ఇంట్లోనే చేసుకోవాలని అనుకుంటారు. కానీ వారికి ఎలా చేసుకోవాలో తెలియదు. అందుకే ఈ స్టోరీలో ఈ కాశ్మీరీ చికెన్ మసాలా ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది వివరించాము. పూర్తిగా చదివి మీరు మీ ఇంట్లో ట్రై చేయండి.

కాశ్మీరీ చికెన్ మసాలా తయారీకి కావాల్సిన పదార్థాలు: చికెన్ – 500 గ్రాములు జీడిపప్పు – 100 గ్రాములు ఎండుద్రాక్ష – 50 గ్రాములు పసుపు –½ టీస్పూన్ జీలకర్ర పొడి –½ టీస్పూన్ ధనియాల పొడి – 1 టీస్పూన్ గరం మసాలా –½ టీస్పూన్ కాశ్మీరీ మిర్చి పొడి – 1 టీస్పూన్ అల్లం-వెల్లుల్లి పేస్ట్ – 1 టీస్పూన్ టొమాటో (తరిగినది) – 1 నీరు – 1 కప్పు (అవసరానుసారం) నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు ఉప్పు – రుచికి సరిపడా కొత్తిమీర – గార్నిష్ కోసం

కాశ్మీరీ చికెన్ మసాలా తయారీ విధానం: ఈ కాశ్మీరీ చికెన్ మసాలా తయారు చేసుకోవడానికి ముందు.. జీడిపప్పు, ఎండుద్రాక్షను కొద్దిసేపు నీళ్లలో నానబెట్టి, ఆ తరువాత మిక్సీలో వేసుకొని మెత్తగా రుబ్బుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక బౌల్ తీసుకొని.. అందులో పసుపు, జీలకర్ర పొడి, కాశ్మీరీ మిర్చిపొడి, ధనియాల పొడి, గరం మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్, తగినంత ఉప్పు వేసుకొని బాగా కలుపుకోవాలి. ఇందులో చికెన్ ముక్కలు వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ తరువాత ఈ మిశ్రమం మొత్తాన్ని ఒక ముప్పై నిమిషాల పాటు మ్యారినేట్ చేసుకోవాలి. అంతే 30 మూత కప్పి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కడాయి పెట్టి అందులో నెయ్యి వేసుకోవాలి. నెయ్యి బాగా వేడెక్కిన తరువాత అందులో మ్యారినేట్ చేసుకున్న చికెన్ ముక్కలను వేసుకొని.. మీడియంగా వేయించుకోవాలి. ఆ తరువాత ఆ చికెన్ ముక్కలన్నిటినీ వేరే గిన్నెలో తీసుకోవాలి. ఆ తరువాత అదే కడాయిలో తరిగిన టమాటో ముక్కలను వేసుకోవాలి. అవి మెత్తబడేవరకు వాటిని వేయించుకోవాలి. ఇప్పుడు ఆ టొమాటోలు అరకప్పు నీళ్లు పోసుకొని రెండు నుంచి మూడు నిమిషాల పాటు మరిగించుకోవాలి. ఈ మిశ్రమంలో ముందుగా తయారు చేసుకొని పెట్టుకున్న జీడిపప్పు, ఎండుద్రాక్షల పేస్ట్ వేసుకొని కలుపుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో వేపుకొని పక్కన పెట్టుకున్న ముక్కలను వేసుకొని మళ్ళీ పది నుంచి పదిహేను నిమిషాల పాటు మూతపెట్టుకొని బాగా మరిగించుకోవాలి. తరువాత సిమ్‌లో ఉడికించుకుంటే చికెన్‌కు మసాలా బాగా పట్టి, చికెన్ మరింత రుచికరంగా మారుతుంది. ఇప్పుడు అందులో కారం, రుచికి సరిపడా ఉప్పు, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసుకొని కలుపుకొని కొంచెం నీళ్లు పోసుకొని కలుపుకోవాలి. ఇప్పుడు మూత తీసి, ఆ మసాలా మీద కొత్తిమీర చల్లుకుంటే ఎంతో రుచికరమైన కాశ్మీరీ చికెన్ మసాలా సిద్ధమైనట్లే. దీనిని రోటి, నాన్, జీరా రైస్‌తో తినొచ్చు. ఇది అద్భుతంగా ఉంటుంది.

## ఈ జ్యూస్ అమృతంతో సమానం..

### ప్రతిరోజూ తాగితే బాడీలో మిరాకిల్స్ జరగడం ఖాయం, అదేంటంటే?



ప్రస్తుతమున్న కాలంలో ఆరోగ్యమే మహాభాగ్యం అయిపోతుంది. మనం తింటున్న తిండి, మన జీవన విధానం వంటి అంశాలన్నీ మనపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. దీని కారణంగా మనిషి చాలా తొందరగా అనారోగ్యానికి గురవుతున్నాడు. అలాగే మనిషి యొక్క ఆయుస్సు కూడా చాలా వరకు తగ్గిపోతుంది. బయట కెమికల్స్ కలిపిన కూల్ డ్రింక్స్ తాగడం, జ్యూస్‌లు తాగడం వంటి వాటి వలన చాలా వరకు ఆరోగ్యం పాడవుతుంది. అవి తాగడం వలన ఆరోగ్యానికి ప్రమాదమే అని తెలిసినా కొంతమంది ఏమీ చేయలేకపోతారు. అలాంటి వారు ఈ అంజీర్ జ్యూస్ తాగితే అద్భుతమైన ఫలితాలు వస్తాయి. ఇది చాలా ప్రయోజనకరమైన జ్యూస్. ఇది ఆరోగ్యానికి చాలా అంటే చాలా మేలు చేస్తుంది. ఇందులో పుష్కలంగా పోషకాలు నిండి ఉంటాయి. అలాగే ప్రతిరోజూ దీనిని తీసుకునే అద్భుతమైన మిరాకిల్స్ జరుగుతాయి. అయితే ఈ స్టోరీలో ఆ జ్యూస్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

అంజీర్ జ్యూస్ తయారీకి కావాల్సిన పదార్థాలు: పండిన అంజీర్ – 5 లేదా 6 చల్లటి పాలు – 1 కప్పు తేనె లేదా చక్కెర – 2–3 టేబుల్ స్పూన్లు ఐస్ ముక్కలు – కొద్దిగా యాలకుల పొడి – 1/4 టీస్పూన్ నానబెట్టిన బాదం లేదా జీడిపప్పు – 5–6.

తయారీ విధానం: అంజీర్ పండ్లను శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కట్ చేయండి.

బ్లెండర్‌లో అంజీర్ ముక్కలు, పాలు, తేనె (లేదా చక్కెర), యాలకుల పొడి, బాదం లేదా జీడిపప్పు వేసి మెత్తగా బ్లెండ్ చేయండి. చల్లటి ఐస్ ముక్కలు వేసి మరోసారి బ్లెండ్ చేయవచ్చు. గ్లాసులోకి వడకట్టకుండా లేదా వడకట్టి కూడా పోసుకోవచ్చు. వెంటనే తాగితే రుచి మరియు పోషక విలువ ఎక్కువగా ఉంటుంది.

చిట్కాలు: తీపి ఎక్కువగా కావాలంటే ఖర్జూరం లేదా మధుర ద్రాక్షతో బ్లెండ్ చేయవచ్చు. పెరుగుతో కలిపి తాగితే ఇది ఒక శక్తివంతమైన ప్రొబయోటిక్ డ్రింక్‌గా మారుతుంది. వేసవిలో కొబ్బరి నీటితో బ్లెండ్ చేస్తే చక్కని శీతల పానీయం తయారవుతుంది. ఈ జ్యూస్‌ను ఉపాహారంగా లేదా బ్రేక్‌ఫాస్ట్ పానీయం లాగా ఉపయోగించవచ్చు. అంజీర్ జ్యూస్ తాగడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు: జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది అంజీర్‌లో ఉండే అధిక ఫైబర్ జీర్ణవ్యవస్థను చక్కబెట్టడంలో సహాయపడుతుంది. మలబద్ధకం ఉన్నవారికి ఇది బాగా ఉపశమనం ఇస్తుంది. హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది పొటాషియం మరియు యాంటీఆక్సిడెంట్లు గుండెకు మేలు చేసే విధంగా పనిచేస్తాయి. ఇవి రక్తపోటును నియంత్రించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇమ్యూనిటీని పెంచుతుంది విటమిన్‌లు, ఖనిజాలు కలిసిన ఈ పానీయం రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. బరువు నియంత్రణకు సహాయపడుతుంది తక్కువ కేలరీలతో ఎక్కువ ఫైబర్ ఉన్న అంజీర్ జ్యూస్, ఆకలిని నియంత్రించి బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది అంజీర్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మానికి నూర్పుతనం అందించి యవ్వనాన్ని కాపాడుతాయి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించగలదు సాధారణ మోతాదులో తీసుకుంటే, ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఎముకల బలానికి తోడ్పడుతుంది అంజీర్‌లో ఉన్న కాల్షియం, మెగ్నీషియం లాంటి ఖనిజాలు ఎముకల దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. నిద్ర సమస్యలకు ఉపశమనం అంజీర్‌లోని ట్రిప్టోఫాన్ అనే సహజ రసాయనం నిద్రను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది శ్లేష్మం తగ్గించడంలో, గొంతునొప్పిని శాంతింపజేయడంలో ఇది ఉపయోగకరంగా పనిచేస్తుంది. మూత్రపిండాల్లో రాళ్ల నివారణ అంజీర్ మూత్రవిసర్జనను ప్రోత్సహించే లక్షణాలతో, మూత్రపిండాల్లో రాళ్లను ఏర్పడకుండా నిరోధించవచ్చు.



## సొరకాయ అప్పాలు..ఒకటి రెండుతో ఆగరు,ఎలా చేసుకోవాలో చూడండి

సొరకాయ అప్పాలు తయారీకి కావలసిన పదార్థాలు –400 గ్రాముల లేత సొరకాయ తరుగు –ఉప్పు –కరివేపాకు –కొత్తిమీర –పచ్చిమిర్చి –బియ్యం పిండి –నువ్వులు –నానబెట్టిన పెసరపప్పు –నానబెట్టిన పచ్చి శెనగపప్పు –జీలకర్ర –ఉల్లిపాయ తరుగు –ఆయిల్.

సొరకాయ అప్పాలు తయారీ విధానం –ముందుగా లేత సొరకాయ ముక్కను శుభ్రంగా కడిగి తరుగుకొని పక్కనపెట్టుకోవాలి. –తర్వాత మిక్సీ గిన్నెలో 10 పచ్చిమిర్చి,అర స్పూన్ ఉప్పు వేసి నీళ్లు పోయకుండా కచ్చాపచ్చాగా గ్రైండ్ చేసుకోవాలి. –ఇప్పుడు సొరకాయ తురుములో కచ్చాపచ్చాగా గ్రైండ్ చేసి పచ్చిమిర్చి పేస్ట్, ఉల్లిపాయ తరుగు, 1 టేబుల్ స్పూన్ జీలకర్ర, 1 కప్పు సన్నగా తరిగిన కొత్తిమీర, అరకప్పు సన్నగా తరిగిన కరివేపాకు, పావుకప్పు నువ్వులు, గంటసేపు నానబెట్టిన పావు కప్పు పెసరపప్పు, గంట సేపు నానబెట్టిన పావు కప్పు పచ్చిశెనగపప్పు,రుచికి సరిపడా ఉప్పు వేసి మొత్తం కలిసేలా కలపాలి. –తర్వాత అందులో 3 కప్పుల బియ్యం పిండి వేసి(సొరకాయ తరుము ఎన్ని కప్పులు వస్తే బియ్యం పిండి అన్ని కప్పులు ఉండాలి)వేసి కలిపి తర్వాత కొంచెం కొంచెం నీళ్లు పోసుకుంటూ కలుపుకోవాలి. మరీ గట్టిగా లేదా మరీ పలుచగా కలపకూడదు. –తర్వాత ఆ పిండిని ముద్దల్లా చేసి పెట్టుకోండి. –తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చేసి అందులో పిండి ముద్దల్ని కొంచెం మందంగా గారెల షేపులో వత్తుకొని ఆయిల్ లో వేసి వేయించాలి. అంతే సొరకాయ అప్పాలు రెడీ. వీటిని చల్లారని తర్వాత తిన్నా కూడా అద్భుతమైన రుచితో ఉంటాయి.

# సినిమా న్యూస్



## మినీ స్కర్ట్‌లో అషు గ్లామర్ బ్లాస్ట్




టాలీవుడ్ గ్లామర్ వరల్డ్‌లో అడుగుపెట్టిన తర్వాత అషు రెడ్డి స్టైల్, స్వాగ్‌కి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పడింది. బిగ్ బాస్ షోలో తన ఉత్సాహభరితమైన బాడీ లాంగ్వేజ్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ, తాజాగా తన గ్లామరస్ లుక్స్ తో మరోసారి నెట్టింట తెగ దూసుకుపోతోంది. షేర్ చేసిన ఫోటోషూట్‌లో అషు రెడ్డి రెడ్ కలర్ ఫ్లోరల్ టాప్, బ్లాక్ మినీ స్కర్ట్‌లో స్టన్నింగ్‌గా మెరిసిపోయింది. ఈ లుక్‌లో ఆమె వేషధారణ మాత్రమే కాదు, హైహీల్స్, హెయిర్ ఫ్లిప్, ఎక్స్‌ప్రెషన్లు అన్నీ కలసి ఒక స్టైలిష్ స్టేట్మెంట్ లా మారాయి. “నా హీల్స్ నిన్ను ఎత్తుగా చేస్తాయని నాకు తెలుసు. %😎%” అనే క్యాప్షన్‌తో ఆమె పోస్ట్‌కి యూత్ నుంచి రెస్పాన్స్ జెట్ స్పీడ్‌లో వచ్చింది. వేలల్లో లైకులు, ఆకట్టుకునే కామెంట్లతో ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ లుక్ చూస్తే క్లాస్‌కు గ్లామర్ ఎలా జోడించాలో అషుతో నేర్చుకోవాలి అంటున్నారు నెటిజన్స్. ఇక అషు కెరీర్ విషయానికొస్తే, సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ బ్యూటీ, డబ్‌స్మాష్‌తో మొదలైన ప్రయాణం టీవీ నుంచి సినిమాల వరకు విస్తరించింది. బిగ్ బాస్ సీజన్ 3 ఆమెకు మంచి గుర్తింపు తీసుకువచ్చింది. ఆ షో ద్వారా ఆమె మాస్ ఆడియెన్స్‌లో తన ప్రత్యేకతను చూపించింది. ఆ తర్వాత కొన్ని స్పెషల్ షోలు, ఈవెంట్ హోస్టింగ్, గ్లామర్ ఫోటోషూట్లతో తనదైన గుర్తింపును క్రియేట్ చేసుకుంది. అషు రెడ్డి స్పష్టంగా తెలుసుకొని ప్రయాణిస్తున్న విషయమేమిటంటే గ్లామర్ ద్వారా క్రేజ్ తెచ్చుకుంటే దానిని మెయింటైన్ చేయడమే అసలైన ఆర్ట్. ఆమె ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ చూస్తేనే తెలుస్తుంది.. ప్రతీ ఫోటోలో ఓ థీమ్ ఉంటుంది, ఒక ఫీల్ ఉంటుంది. ముఖ్యంగా స్టైలింగ్, మేకప్, పోజింగ్, డ్రెస్సింగ్ డిజైన్ అన్నిటిలోనూ ఎంతో కేర్ తీసుకుంటుంది. మొత్తానికి, అషు రెడ్డి ఈ తాజా గ్లామర్ ఫోటోషూట్‌తో మరోసారి తన స్థాయిని నిరూపించుకుంది.

## బ్లాక్ సూట్‌లో పవన్ బాస్ వైబ్స్



ఇటీవలే చారిత్రక కథలో యోధుడిగా కనిపించారు పవన్ కల్యాణ్. ‘హరి హర వీరమల్లు’ టైటిల్ కి తగ్గట్టే భారీ పోరాట ఘట్టాలలో విరోచిత పోరాటాలతో పవన్ మెప్పించారు. వీరమల్లు గురించి అభిమానుల్లో ఉత్సాహకర చర్చ తర్వాత ఓజీ గురించి, ఉస్తాద్ భగత్ సింగ్ గురించి ప్రజల్లో చాలా ఉత్కంఠ నెలకొంది. పవన్ కల్యాణ్ తదుపరి సినిమాల గురించిన అప్ డేట్స్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా వేచి చూస్తున్నారు. ఇలాంటి సమయంలో పవన్ రాజకీయ షెడ్యూళ్లకు బ్రేక్ ఇచ్చి, సినిమా షెడ్యూళ్లతో బిజీ అయ్యారు. ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ పాటల చిత్రీకరణలో పాల్గొంటున్నారని సమాచారం. ఈ పాటల్లో పవన్ లుక్ ఎలా ఉండబోతోందో తాజాగా బయటపడింది. పవన్ లుక్ లీక్‌కి ‘కింగ్ డమ్’ టీమ్ కారణం. తాజాగా లీకైన ఫోటోగ్రాఫ్ లో పవన్ కల్యాణ్ సూట్ ధరించి ఎంతో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. ఈ లుక్ చూడగానే వవన్ కల్యాణ్‌కి ‘ఖుషి- బద్రి’ డేస్ మళ్లీ వచ్చాయి! అంటూ అభిమానులు ఆనందిస్తున్నారు. పవన్ కల్యాణ్ తన ఆరవ సినిమా ‘బద్రి’లో ఎంతో స్టైలిష్ గా కనిపించారు. ఖుషి, సుస్వాగతం చిత్రాల్లోను పవన్ ఎంతో ఇస్మార్ట్ గా కనిపించారు. ముఖ్యంగా సూటు బూటు ధరించి కార్పొరేట్ బాస్‌లా క్లాసీగా కనిపించాడు పవన్. ఇప్పుడు ఒక పాట చిత్రీకరణ కోసమే అయినా అతడు సూట్ ధరించి ఎంతో స్టైలిష్‌గా కనిపిస్తున్నాడు. విజయ్ దేవరకొండ- భాగ్యశ్రీ జంట పవన్ కి ఇరువైపులా నిలబడి ఫోటో దిగారు. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో సునామీలా మారింది. దీంతో పాటు కింగ్ డమ్ ప్రమోషన్ లో జోరు అమాంతం స్కైని తాకింది. తాజా ఫోటో లీక్ తో బ్లాక్ సూట్ లో పవన్ ఎంతో స్టైలిష్ గా కనిపిస్తున్నారని అభిమానులు కాంప్లిమెంట్లు ఇస్తున్నారు. కింగ్ డమ్ ఈ శుక్రవారం థియేటర్లలోకి వస్తోంది. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాలతో టీమ్ బిజీబిజీగా ఉంది.

## మహావతార్ ఎన్ని అద్భుతాలో..?



హొంబలే ప్రొడక్షన్స్ ఏం చేసినా సరే అదో ట్రెండ్ సెట్ అన్నట్టుగా ఉంది. మాస్ యాక్షన్ సినిమాలతో కన్నడ పరిశ్రమ రేంజ్ పెంచిన ప్రొడక్షన్ అది. కె.జి.ఎఫ్ తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టి కన్నడ సినిమా రేంజ్ ని పాన్ ఇండియా లెవెల్ లో అదరగొట్టేలా చేశారు. ఇక యానిమేటెడ్ సినిమాగా మహావతార్ నరసిం హ తో మరో సంచలనం సృష్టించారు. మహవతార్ యానిమేటెడ్ సీరీస్ లను భారీ రేంజ్ లో ప్లాన్ చేశారు హొంబలె బ్యానర్. అందులో భాగంగానే వచ్చిన మహావతార్ నరసింహ ఆడియన్స్ ని సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. అసలు యానిమేటెడ్ సినిమా ఈ రేంజ్ అద్భుతాలు చేయడం ఈమధ్య కాలంలో జరగలేదు. సినిమా 6 కోట్లతో తీస్తే ఇప్పటికే 30 కోట్ల పైన కలెక్ట్ చేసింది. ఐతే ఇండియన్ సినిమాలకు కొత్త మార్గదశకాన్ని చూపిస్తుంది మహావతార్ మూవీ. ఎందుకంటే హాలీవుడ్లో చాలా వరకు యానిమేటెడ్ సినిమాలకే భారీ క్రేజ్ ఉంటుంది. అవతార్ లాంటి సినిమాలు ప్రపంచవ్యాప్తంగా అద్భుతాలు సృష్టిస్తున్నాయంటే యానిమేటెడ్ సినిమాల మీద ఆడియన్స్ ఆసక్తి ఏంటన్నది తెలుస్తుంది. డిస్నీ, పిక్సర్ లాంటి సంస్థల నుంచి వచ్చే యానిమేటెడ్ సినిమాలకు మంచి క్రేజ్ ఉంటుంది. ఐతే ఇండియన్ సినిమాల్లో ఈ యానిమేటెడ్ సినిమాలు అంత అద్భుతాలు చేసిన సందర్భాలు తక్కువ. మన దగ్గర యానిమేటెడ్ షోస్ అది కూడా చిల్డ్రెన్ షోస్ చాలా ఫేమస్. కానీ సినిమాలకు వస్తే అవి అంత క్లిక్ అవ్వలేదు. కానీ మహావతార్ సినిమా చూస్తే ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర కూడా యానిమేటెడ్ సినిమాలకు మంచి డిమాండ్ ఏర్పడేలా ఉంది. మహావతార్ సినిమాలు ఇంకా చాలా రాబోతున్నాయి. సో హొంబలే ఒక పథకం ప్రకారంగానే ఈ సినిమాలను మొదలు పెట్టిందని చెప్పొచ్చు. మహవతార్ సినిమా రికార్డులు ఇంకా కొనసాగుతున్నాయి. సినిమా ఫుల్ రన్ లో మంచి వసూళ్లను రాబట్టేలా ఉంది. ఈ సినిమా ఇంత గొప్ప సక్సెస్ అయ్యింది కాబట్టి ఇక రాబోతున్న నెక్ట్స్ సినిమాల మీద కూడా మరింత ఫోకస్ చేసే ఛాన్స్ ఉంటుంది. ఏది ఏమైనా వెండితెర మీద యానిమేటెడ్ సినిమాల్లో ముఖ్యంగా మన మేకర్స్ చేసిన మహావతార్ చేస్తున్న అద్భుతాలు మాత్రం సంచలనానికి నాంది పలికిందని చెప్పొచ్చు.

## తనను తిట్టేవాళ్లపై అనసూయ బ్రహ్మాస్త్రం



అవును.. ట్రోలర్స్ పైకి యాంకర్ అనసూయ - బ్రహ్మాస్త్రం- విసిరారు. విమర్శకులపై ఇది ఎదురే లేని అస్త్రం. -కోపం లేకుండా స్పష్టంగా- అంటూ సూటిగా గుండెల్లోకి దూసుకెళ్లే ఒక నోట్ రాసారు. ధైర్యంగా ఉంటే అది అగౌరవమా..? అభిరుచికి తగ్గ దుస్తులు ధరించడం తప్పు అవుతుందా? అని సూటిగా సుత్తి లేకుండా ప్రశ్నించారు. తన గురించి తన కట్టు, బొట్టు, దుస్తుల గురించి విమర్శించే వారిపై ఎలాంటి దూషణలకు దిగకుండా నింపాదిగా, పద్ధతిగా చెప్పాల్సినది చెప్పారు అనసూయ. తాజాగా ఇన్ స్టా మాధ్యమంగా అనసూయ రాసిన నోట్ బ్లాస్ట్ అయింది. తన దుస్తుల ఎంపిక విషయంలో, గ్లామర్ ఎలివేషన్ విషయంలో ప్రజలను తీర్పు చెప్పవద్దని కోరుతూ, తనను లక్ష్యంగా చేసుకునే బదులు తేడాలను ఎలా అంగీకరించాలో నేర్చుకోవాలని అనసూయ సూచించారు. -ఇటీవల మౌనంగా ఉంటున్నాను. కానీ దీనికి భిన్నంగా స్పష్టంగా, కోపం లేకుండా మాట్లాడాల్సి వస్తోంది-- అని అన్నారు. సోషల్ మీడియా ఛానెల్‌లలో తిరుగుతున్న కొందరు మహిళా స్పీకర్లు తనను ప్రత్యేకంగా టార్గెట్ చేస్తున్నారని అన్నారు. వారెవరో నాకు తెలీకపోయినా నా వ్యక్తిగత విషయాలను స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. నేను ఒక స్త్రీని.. భార్యను.. ఇద్దరు పిల్లల తల్లిని. అయినా నేను నా వ్యక్తిగత అభిరుచికి తగ్గ దుస్తులనే ధరిస్తాను. గ్లామర్ - స్టైల్ - ఆత్మవిశ్వాసం ఎల్లపుడూ నా ఐడెంటిటీని ప్రతిబింబిస్తాయి. ఇది తల్లిగా ఉండటానికి సరిపడదని కొందరు నమ్ముతారు. అయినా ఇది నా ప్రశ్న... తల్లి కావడం అంటే మన నిజమైన స్వభావాన్ని వదులుకోవడమా? నా కుటుంబం - నా భర్త- పిల్లలు.. నేను ఎలా ఉన్నా ప్రేమిస్తారు. వారు నాపై తీర్పు చెప్పరు.. నాకు మద్దతు ఇస్తారు. ఇది చాలా ముఖ్యం. కొందరు ఈ స్థాయిలో బహిరంగంగా ఉండటానికి అలవాటు పడకపోవచ్చు.. అయినా ఎవరి ఎంపికను కూడా తప్పు పట్టవద్దు అని సూచించారు. తన కుమారులు తనను నమ్మకంగా, దయగా, గౌరవంగా, సిగ్గు పడాల్సిన అవసరం లేని మహిళగా చూస్తున్నారని అనసూయ పేర్కొన్నారు.

# సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు

**- ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా అధికారులు ఉండాలి**

**- సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




భద్రాద్రి కొత్తగూడెం, జూలై 31: సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్, పి.వి. శ్రీనివాస్ రావు గురువారం భద్రాద్రి జిల్లాకు విచ్చేశారు. జిల్లాకు విచ్చేసిన కమిషనర్లకు ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రధాన కమిషనర్ అయోధ్య రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐడిఓసి కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్లు మొక్కలు నాటారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో ఆర్.టి.ఐ యాక్ట్ అమలు చేయు విధివిధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్టనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, ఇతర కమిషనర్లు పి.వి శ్రీనివాసరావు, దేశాల భూపాల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయోధ్య రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని, సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, వివిధ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయమన్నారు. సమాచార హక్కు చట్టం 136 దేశాల్లో అమలు అవుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్టిఐ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారి తనం ఎంత అవసరమో, పారదర్శకత కూడా అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారీతనం, పారదర్శకతకు సార్ధకత చేకూరుతుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషనర్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషనర్ దగ్గర పెండింగ్ లో ఉన్నాయని ఆయన తెలిపారు. సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించే విధంగా రాష్ట్రంలో 11 జిల్లాలు ఎంపిక చేసుకుని చట్టంలోని సెక్షన్ల పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ...భద్రాద్రి జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు, శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌర సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు. జిల్లాకు మొదటి సారిగా వచ్చిన సమాచార హక్కు కమిషనర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాలువా, మెమొంటోతో సత్కరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవోలు మధు, దామోదర్, అన్ని శాఖల పౌర సమాచార అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ద్వారా హస్తకళలకు ప్రోత్సాహకం

**- జాతీయ స్థాయిలో పెంబి మండల ఆస్పిరేషన్ బ్లాక్‌కు నాల్గవ స్థానం రావడం గర్వకారణం**

**- ఆకాంక్ష హాత్ కార్యక్రమ ప్రారంభ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



నిర్మల్, జూలై 31 : మహిళల ఆలోచనలు వెలుగులోకి తెచ్చేందుకు మహిళా సంఘాలు తోడ్పాటునిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఆకాంక్ష హాత్ కార్యక్రమాన్ని కలెక్టర్ ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మా బొజ్జు పటేల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శనలను ఎమ్మెల్యేతో కలిసి వీక్షించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో పెంబి మండలంలో చేపట్టిన కార్యక్రమాలకు గాను దేశవ్యాప్తంగా 500 మండలాలకు గాను పెంబి మండలానికి 4 వ ర్యాంకు వచ్చిందని అన్నారు. పెంబి మండలాన్ని ఉత్తమ మండలంగా తీర్చేలా కృషిచేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే పలువురు జిల్లా ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్రస్థాయిలో జరగబోవు కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా కాంస్య పతకాన్ని అందుకోనున్నట్లు తెలిపారు. పెంబి మండలాన్ని ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ మండలం గా మార్చమని అన్నారు. మూడు నెలల పాటు జరిగిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం వల్ల సాధ్యమయింది అన్నారు. పెంబి మండలానికి విద్య, వైద్యం, వ్యవసాయం, పోషణ, సాంఘీక అభివృద్ధి అంశాల్లో మెరుగైన వృద్ధి సాధించామని తెలిపారు. గర్భిణీ స్త్రీ ల నమోదు, డయాబెటిస్ స్క్రీనింగ్, సప్లిమెంటరీ న్యూట్రీషియన్ లలో వందశాతం, పరిపూర్ణత సాధించడంతో పాటుగా భూ హెల్త్ కార్డుల జారీలో 70 శాతం, మహిళా సంఘాల రుణాల విషయంలో 94 శాతం పరిపూర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలు ప్రభుత్వం అందించే రుణాలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని అన్నారు. నీతి అయోగ్ ఆకాంక్ష హాత్ కార్యక్రమం నేటి నుంచి ఆగస్టు 4 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు రోజులపాటు మహిళా సంఘాల హస్తకళలు ప్రదర్శనలతో పాటు, అమ్మకాలు ఉంటాయని చెప్పారు. అనంతరం ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, నీతి అయోగ్ పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ నకు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. తెండి మండలం ఉత్తమ స్థానంలో నిలిచేందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా అధికారు, పెంబి మండల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారులు అంకితభావంతో పనిచేయడంతోనే ఉత్తమ ర్యాంకు సాధ్యమైందని అన్నారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సొంత కాళ్లపై నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలను ప్రదర్శించారు. పెంబి మండల అధికారులు, అంగన్వాడీలు, ఏఎన్ఎం, ఆశాలు, ఇతర ఫ్రంట్ లైన్ ఉద్యోగులను కలెక్టర్ ఎమ్మెల్యేలు శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు అంబేద్కర్ కలెక్టర్, అదన కలెక్టర్, ఎమ్మెల్యే తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా అధికారులు, పెంబి మండల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, మహిళా స్వయం సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం, కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్ అమలు చేయాలి : కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించిన టియుసిఐ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




పాల్వంచ, జూలై 31: ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర మహాసభ పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం పాల్వంచలోని నవభారత్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి, పాల్గొని మాట్లాడుతూ.. ఒక పక్క కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని పోరాడుతూ ఉంటే మరో పక్క ప్రభుత్వాలు 8 గంటల పనిని రద్దుచేసి, 282 జీవోను తెచ్చి పది గంటలు పని చేయాలని హుకుం జారీ చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులు, ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఎమ్మెల్యే, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఒక్క కలం పోటుతో లక్షల రూపాయల జీతాన్ని తీసుకుంటా ఉన్నారన్నారని వారు ఆరోపించారు. ఈ ప్రజా ప్రతినిధులు దిగిపోతే 50 వేల రూపాయల ఫింఛన్ తీసుకుంటారని, ఒక కార్మికుడు 35 సంవత్సరాలు రెక్కలు ముక్కలుగా పని చేసుకుని సంస్థలకు లాభాలు తెస్తే, కార్మికుడు దిగిపోతే, వెయ్యి రూపాయలు పెన్షన్ ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదెక్కడి న్యాయమని కార్మికుడు దిగిపోతే కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు, సామాజిక భద్రతను కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను, విరమించుకొని రాష్ట్ర అసెంబ్లీలో లేబర్ కోడ్స్ అమలును వ్యతిరేకిస్తూ తీర్మానించి, కార్మికులపై తమ చిత్తశుద్ధిని, నిరూపించుకోవాలని వారు అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సి నివేదిక ప్రకారం మినిమం బేసిక్ ను నిర్ణయించాలనీ, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని వారు కోరారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ , ఫిక్స్ డ్ టర్మ్ విధానాన్ని రద్దు చేసి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ

హాస్పిటల్లో మెడికల్ కాలేజీలలో సిబ్బందికి అర్హత కనుగుణంగా వేతనాలు కేటగిరీ వారీగా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను నిలిపివేసి, మన బొగ్గు నాణ్యతను పెంచి ఓపెన్ మార్కెట్ చేయాలన్నారు. కేజీబీవీ మోడల్ స్కూల్స్ నాన్ టీచింగ్ సిబ్బందికి పని భారాన్ని తగ్గించాలనీ, వీక్లీ ఆఫ్ లు అమలు చేయాలనీ, ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించాలని డిపిఓకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్, ఉపాధ్యక్షులు గోనెల రమేష్ ,వై.గోపాలరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు, మల్లెల వెంకటేశ్వర్లు, రఫీ, సంజీవ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగాలి : కలెక్టర్ జితేష్ వి.పాటిల్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



భద్రాద్రి కొత్తగూడెం, జూలై 31: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతను నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్నటువంటి ఆపరేషన్ గది, లేబర్ రూమును కలెక్టర్ పరిశీలించి ఆపరేషన్ గదిలో మందులు నిల్వ ఉండటాన్ని గమనించి వాటిపై ఆరా తీశారు. మందులు ఎందుకు నిల్వ చేశారు? ఆపరేషన్ థియేటర్ ఉపయోగిస్తున్నారా? లేదా? అని వైద్యులను ప్రశ్నించారు. వైద్యులు మూడు నెలలకు సంబంధించి మందులను ముందుగా నిల్వ చేసినట్లు, తగిన ప్రదేశం లేక ఆపరేషన్ గదిలో నిల్వ చేసినట్లు వివరించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. అనంతరం కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు.




# ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసి లాభాలు పొందాలి

**- పాల్వంచ సొసైటీ చైర్మన్ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కొత్తగూడెం/పాల్వంచ, జూలై 31: రైతులు మునగ, ఆయిల్ ఫామ్, పత్తిలో అంతర పంటగా మునగ, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసి అధిక లాభాలు పొందాలని భద్రాద్రి జిల్లా పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. చుంచుపల్లి మండలం పరిధిలోని ప్రశాంతి నగర్ రైతు వేదికలో సంపూర్ణత అభియాన్ సమరోహ్ ఆకాంక్ష మేళా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏడిఏ యు.నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ రైతులందరూ నేరుగా వెదజల్లే వరి విధానాన్ని అవలంబించాలని, నానో యూరియా వాడాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టే విధానాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.బాబురావు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, ఆత్మ డిపిడి సరిత, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త భరత్, ఏడిఏ యు.నరసింహారావుడివిజన్ కు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు శంభో శంకర్, రాకేష్, రాజేశ్వరి, కరుణ, నర్మదా, దీపక్ ఆనంద్, పాల్వంచ, జూలూరుపాడు సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, కొత్తగూడెం మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.





# సిపిఐ జిల్లా కమిటీలో పాల్వంచకు సముచిత స్థానం

**- స్థానిక సమరంలో సత్తాచాటుతాం**

**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, జూలై 31: భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట కేంద్రంగా జరిగిన సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా కమిటీలో పాల్వంచకు సముచిత స్థానం దక్కినట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం తెలిపారు. గురువారం పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగిన సిపిఐ ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నూతనంగా పాల్వంచ నుండి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ముత్యాల విశ్వనాథం, ఉప్పుశెట్టి రాహుల్, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కౌన్సిల్ సభ్యులుగా బండి నాగేశ్వరరావు, గుండాల నాగరాజు, డి.సుధాకర్, వి.పద్మజ, వరక అజిత్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నిమ్మల రాంబాబు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలలో పాల్వంచ కేంద్రంగా కేటీపీఎస్ లో 800 మెగావాట్ల నూతన స్టేజీలను ఏర్పాటు చెయ్యాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఎరువుల కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని, పాల్వంచ మున్సిపాలిటీకి కార్పొరేషన్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని, కాలుష్య ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పట్టణ ప్రాంతంలో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తింపచేయాలని, స్పాంజ్ ఐరన్ కర్మాగారాన్ని ఉత్పత్తిలోకి తీసుకురావాలని, పాల్వంచ కేంద్రంగా ఆటోనగర్ ఏర్పాటు చేయాలని తదితర 49 తీర్మానాలు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ఆయన వివరించారు. మహాసభల స్ఫూర్తితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూనే రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. పాల్వంచ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకొని వెళ్ళి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బండి నాగేశ్వరరావు, గుండాల నాగరాజు, డి.సుధాకర్, వి.పద్మజ, వరక అజిత్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నిమ్మల రాంబాబు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందు ఎమ్మెల్యేను కలిసిన బిఎస్ఎన్ఎల్ అధికారులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కొత్తగూడెం, జూలై 31: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు గురువారం బిఎస్ఎన్ఎల్ అధికారులు భద్రాద్రి జిల్లా ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యని మర్యాదపూర్వకంగా కలిశారు. "దిశా" సమావేశంలో చెప్పిన సమస్యల పరిష్కారంలో భాగంగా ఇల్లందు నియోజకవర్గంలో ఉన్న రోళ్లపాడు, పూ బెల్లి, రోళ్ల గడ్డ, బద్దు తండా పరిసర ప్రాంతాలకు బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనితీరు గురించి ఎమ్మెల్యే కోరం కనకయ్యను అడిగి తెలుసుకున్నారు. పూబెల్లి గ్రామాన్ని అధికారులతో కలిసి సందర్శించి, సిగ్నల్ కు సంబందించిన సాంకేతిక సమస్యలు తెలుసుకొని తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజీఎం సుభాష్, ఎస్.డి.ఈ. సక్రు, జేటీఓ సైదులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శివరాంజి పాల్గొన్నారు.

Printed, Published and Owned by **KORUKANTI MANIDEEP PATEL,** Printed at SRI BALAJI PRINTING PRESS, H.No. 4-4-/85, Thilak Road, Karimnagar, Telangana - 505001 and Published at H.No.2-6-242, Ist Floor, Bus stand to Wesly Church Road, Mukarampura, Karimnagar, Karimnagar (Dist.), Telangana-505001, Editor: **GOLI SAMMI REDDY.** RNI.No.TELTEL/2010/35941. Cell: 9394322782, email: prajalakshyam@gmail.com